ప్రజాశక్తి

శుక్రవారం 20 సెప్టెంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ప్రకృతి వైపరీత్యానికి గురైన జిల్లాగా బాపట్ల

ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రెవెన్యూ (విపత్తుల నిర్వహణ) శాఖ వారు బాపట్ల జిల్లాను ప్రకృతి వైపరీత్యానికి గురైన జిల్లాగా గుర్తించి ఉపశమనం ప్రకటించారని కలెక్టర్ జె.వెంకట మురళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్.12 రెవెన్యూ (విపత్తు నిర్వహణ) శాఖ తేదీ.18.9.2024 ద్వారా బాపట్ల జిల్లాను ప్రకతి వైపరీత్యానికి గురైన జిల్లాగా ప్రభుత్వం గుర్తించి 'ఉపశమనం' ప్రకటించిందని తెలిపారు. ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో సంభవించిన వరదలు, భారీ వర్షాలతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో విజయనగరం, ఏఎస్ఆర్, కాకినాడ, ఏలూరు, పశ్చిమగోదావరి, కష్ణ, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలు ప్రకతి ప్రకోపానికి గురై.. అతలాకుతలమయ్యాయని పేర్కొన్నారు. ఈ కారణంగా ఆయా జిల్లాల్లో మానవ, పశు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, నివాసాల ధ్వంసం, వ్యవసాయ, ఉద్యానవన పంటల నష్టం, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు, పరిశ్రమలు మొదలైనవి అంచనాలకు అందనంతగా నష్టపోవడం జరిగిందన్నారు. ఈ నష్టాన్ని ఆయా కలెక్టర్లు డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డిసిసి)లో ప్రస్తావించినప్పుడు ప్రభుత్వం నష్టాన్ని స్వయంగా పరిశీలించి బాపట్ల జిల్లాకు కూడా ఉపశమనం ప్రకటించినట్లు తెలిపారు.

కూటమి నేతలతో కలిసి పనిచేస్తా..

- అవమానాలు భరించలేకనే వైసిపిని వీడా..
- ఒంగోలులోనే పవన్ సమక్షంలో జనసేనలో చేరతా..
- మీడియాతో మాజీ మంత్రి బాలినేని
- మంగళగిరి కార్యాలయంలో పవన్‌కళ్యాణ్‌తో భేటీ

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌తో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం సాయంత్రం భేటీ అయ్యారు. వైసిపికి రాజీనామా చేసిన అనంతరం బాలినేని హైదరాబాద్ నుంచి విజయవాడ చేరుకున్నారు. సాయంత్రం మంగళగిరిలోని పార్టీ కార్యాలయానికి వెళ్లి పవన్‌కళ్యాణ్‌తో భేటీ అయ్యారు. అన్ని విషయాలూ ఆయనతో చర్చించారు. ఎటువంటి హామీలు పొందారన్న విషయం బాలినేని వెల్లడించలేదు. అనంతరం మీడియాతో మాట్లాడిన బాలినేని వైఎస్.రాజశేఖర్‌రెడ్డి తనకు రాజకీయ భిక్ష పెట్టారన్నారు. ఆయన మరణం అనంతరం జగన్ వెంట నడిచానని, అయితే పార్టీలో తనకు అనేక అవమానాలు ఎదురయ్యాయన్నారు. ప్రజాసమస్యలతో పాటు ఆయన తీసుకునే విధానాలపై తప్పులు ఎత్తిచూపినప్పుడు స్వీకరించే పరిస్థితి లేకపోగా తనను పక్కనబెట్టారన్నారు. ఆయన వైఖరి నచ్చకనే పార్టీకి రాజీనామా చేసినట్లు చెప్పారు. ఇప్పటికీ అక్కడ కోటరీనే నడుస్తోందన్నారు. పవన్‌కళ్యాణ్‌ను కలవకుండానే పార్టీకి రాజీనామా చేశానన్నారు. వైసిపిలో బాలినేని లాంటి మంచోళ్లు ఉన్నారని, ఆయన పలు సార్లు చెప్పారని, అంతకన్నా ఆయన తనకిచ్చే గౌరవం ఏముందని, అది చాలని పేర్కొన్నారు. అందుకే ఆయన పట్ల అభిమానంతోనే జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. ఆయన కూడా సాదరంగా ఆహ్వానించారని చెప్పారు. మంచిరోజు చూసుకొని ఒంగోలులోనే పార్టీలో చేరతామన్నారు. పవన్‌కళ్యాణ్ కూడా ఒంగోలు వస్తామని చెప్పారన్నారు. ఇక ఒంగోలులో ఎలా పనిచేస్తారన్న దానిపై స్పందిస్తూ కూటమిలో జనసేనకు ఇచ్చే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే జనార్ధన్ అధికారంలో ఉన్నారని, ప్రజాతీర్పును గౌరవిస్తామన్నారు. ఆయనతో తప్పకుండా కలిసి పని చేస్తామన్నారు. పాత, కొత్త జనసేన కార్యకర్తలను కలుపునే పనిచేస్తామన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి పవన్‌కళ్యాణ్‌కు పేరు తెస్తామని చెప్పారు.

ఒంగోలులో మారుతున్న పరిణామాలు..

ఇప్పటివరకూ ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. నిన్నటివరకూ ఒకరిపై ఒకరు ఆరోపణలూ చేసుకున్నారు. విచారణల పేరుతో హెచ్చరికలు చేసుకున్నారు.

బాలినేనితో రియాజ్, రాయపాటి అరుణ

పవన్‌కళ్యాణ్‌తో భేటీ అయిన బాలినేని శ్రీనివాసరెడ్డి

ఇప్పుడు ఇద్దరూ కూటమిలోనే కొనసాగాల్సిన పరిస్థితి. ఇక్కడే తిరకాసుగా ఉంది. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఇద్దరూ ఇప్పుడు ఒంగోలులో కలిసి పనిచేస్తారా? సాధ్యమా? అంటే మిశ్రమ స్పందన వస్తోంది. ఇప్పటికే రెండు గ్రూపుల మధ్య అనేక గొడవలు జరిగాయి. కొట్లాటలు జరిగాయి. కేసులు నడిచాయి. వేధింపులు చోటు చేసుకున్నాయి. ఐదేళ్లూ టిడిపి కార్యకర్తలపై వేధింపులు జరగ్గా ఇప్పుడు వాళ్లంతా వైసిపిపై ప్రతికారంలో ఉన్నారు. ఆ పరంపరలోనే ఒంగోలులో రాజకీయవేడి ఎప్పుడూ తగ్గడం లేదు. ఇప్పుడు ఇంకా పెరుగుతుందా? ఇద్దరూ కలిసి అభివృద్ధి వైపు అడుగులు వేస్తారా? అనేది చర్చగా మారింది. ఆయన్ను పార్టీలో చేరకుండా అడ్డుకుంటున్నారనే చర్చ కూడా నిన్నటివరకూ సాగింది. ఇక జనసేనలోనూ రెండు, మూడు గ్రూపులున్నాయి. కొందరు బాలినేని అనుచరులుగానూ ఉన్నారు. పార్టీ అధ్యక్షుడు రియాజ్ వంటి ముఖ్యనేతలు ఎమ్మెల్యే దామచర్లతో ▶ 2లో

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

జమిలి ఎన్నికలు నష్టదాయకం

- దీనిపై టిడిపి, వైసిపి తమ వైఖరి వెల్లడించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

▶ మెయిన్ లో

సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్

నేడు సిఎం చంద్రబాబు రాక

▶ 8లో

చీరాల ఉప ఖజానా కార్యాలయంలో

అందరిపై క్రమశిక్షణా చర్యలు

- అవినీతి ఆరోపణలపై ఉప ఖజానా అధికారి భాగ్యలక్ష్మి సరెండర్
- ఉద్యోగులందరినీ ప్రకాశం జిల్లాలోని దూరప్రాంతాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు
- కమీషన్ల కోసం కక్కుర్తి పడినందుకు ఫలితం



ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అవినీతి ఆరోపణల నేపథ్యంలో చీరాల ఉప ఖజానా అధికారి కె.భాగ్యలక్ష్మిని సరెండర్ చేస్తూ కలెక్టర్ జె.వెంకటమురళి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. చీరాల ఉపఖజానా కార్యాలయంలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై స్పందించిన కలెక్టర్ చీరాల ఆర్డీవో సూర్యనారాయణరెడ్డిని ఇటీవల విచారణ అధికారిగా నియమించారు. ప్రాథమిక విచారణ నివేదిక ఆధారంగా ఉప ఖజానా అధికారి కె.భాగ్యలక్ష్మిని సరెండర్ చేశారు. ఆ కార్యాలయంలో పనిచేస్తున్న మిగిలిన సిబ్బంది మొత్తంపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లాలోని దూర ప్రాంతాలకు బదిలీ చేస్తున్నట్లు ఖజానా శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి జిల్లా కలెక్టర్ లేఖ పంపారు. తక్షణమే అక్కడ సిబ్బంది బదిలీ కానున్నారని కలెక్టర్ తెలిపారు.

చీరాల ఉప ఖజానా కార్యాలయంలో ప్రస్తుతం ఉన్న ఉద్యోగులు ఏళ్ల తరబడి ఇక్కడే ఉంటూ ఏ బిల్లు చేయాలన్నా కమీషన్ ఇస్తేనే పని చేస్తూ వచ్చారు. ప్రతి బిల్లుకూ ఇంత అని పర్సంటేజ్ పెట్టారు. అయితే ఇటీవల ఈ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగుల విధులకు సంబంధించి సీట్ల కేటయింపుల్లో మార్పులు చేస్తూ ఎస్‌టివో ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా కొందరు ఉద్యోగులకు బాగా ఆదాయం వచ్చే సీట్లు రాగా కొందరికి ఏ మాత్రం ఆదాయం రాని సీట్లు కేటాయింపుల్లో వచ్చాయి. దీంతో ఆదాయం కోల్పోయిన సదరు ఉద్యోగులు కార్యాలయానికి వస్తున్నారేగానీ బిల్లులన్నీ పెండింగ్‌లో ఉంచారు. ఈ కారణంగా చీరాల డివిజన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల జీతాల బిల్లులు, పింఛన్ దారుల పింఛన్లు, కాంట్రాక్టర్లు చేసిన పనుల తాలూకా బిల్లులన్నీ ▶ 2లో

వైసిపి జిల్లా నేతలతో

నేడు జగన్ భేటీ

- బాలినేని రాజీనామాతో అప్రమత్తమైన పార్టీ అధినేత
- జిల్లా సారథ్య బాధ్యతలు బూచేపల్లికి అప్పగించే యోచన

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి రాజీనామాతో జిల్లాలో వైసిపికి షాక్ తగిలిన నేపథ్యంలో పార్టీ భవితవ్యంపై జిల్లా నేతల్లో తర్జనభర్జన సాగుతోంది. అదే సమయంలో పార్టీ అధినేత వైఎస్.జగన్ కూడా అప్రమత్తమయ్యారు. నష్టనివారణ చర్యలకు ఉపక్రమించారు. శుక్రవారం నాడు జిల్లా నేతలతో భేటీ కానున్నారు. బాలినేని రాజీనామా అనంతర పరిణామాలపై ఈ భేటీలో కీలకంగా చర్చ సాగుతుందని సమాచారం. ఈ సమావేశానికి పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, పార్లమెంట్ నుంచి పోటీ చేసిన చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యేలు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జునతో పాటు నియోజకవర్గాల నుంచి పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు ఈ భేటికి హాజరు కానున్నారు. బాలినేని రాజీనామా వల్ల జిల్లాలో ఆయన ప్రభావం ఎలా ఉంటుంది? నియోజకవర్గాల్లో ఆయనతో ▶ 2లో

కూటమి నేతలతో కలిసి పనిచేస్తా..

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నారు. ఇప్పుడు ఇద్దరి మధ్య సయోధ్య సాధ్యమా? అనేదీ సంశయనంగానే మారింది.బాలినేని గురువారం పవన్‌కళ్యాణ్‌ను కలిసిన నేపథ్యంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ బాలినేనిని కలవటం గమనార్హం. వైసిపి నుంచి గెలిచిన కొందరు కార్పొరేటర్లు ఇప్పటికే తెలుగు దేశంలో చేరగా.. మరి కొందరు బాలినేని వెంట ఉన్నారు. వీరంతా జనసేనలో చేరే అవకాశాలు ఉన్నాయి. ఏదేమైనా ఒంగోలు నియోజ కవర్గంలో రెండు పార్టీల నేతలు, కార్య కర్తలు నువ్వానేనా అన్నట్లుగా ఎన్నికల్లో గెలుపు కోసం తల పడ్డారు. తర్వాత అదే పోరు రెండు గ్రూపుల నడుమ సాగింది. ఇప్పటికీ సాగుతోంది. ఇప్పుడు బాలినేని కూడా తన అను చరులతో కూటమి లోకి రావడంతో భవిష్యత్ పరిణా మాలు ఒంగోలులో ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే..

అందరిపై క్రమశిక్షణా చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

వందల సంఖ్యలో నిలిచిపోయాయి. చీరాల ఉప ఖజానా కార్యాలయ ఉద్యోగుల తీరు గురించి జిల్లా అధికారుల దృష్టికి వెళ్లినా ఫలితం కనిపించలేదు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, ఇతర బిల్లులు కాలేదు. ఖజానా ఉద్యోగుల నిర్వాకం గురించి కలెక్టర్ జె.వెంకటమురళి దృష్టికి వెళ్లడంతో చీరాల ఆర్‌డివో సూర్యనారాయణరెడ్డిని విచారణ అధికారిగా నియమించారు. ఆర్‌డివో విచారణ జరిపి కార్యాలయంలో సీట్ల మార్పిడి జరగ్గా ఆరుగురు ఉద్యోగులు సదరు మార్పులను అంగీకరించకుండా రెండు నెలలుగా బిల్లులు నిలిపివేసినట్లు గుర్తించారు. వారి లాగిన్‌లో వందల సంఖ్యలో బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించారు. కార్యాలయంలో ఉద్యోగులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళాల్సిన ఎస్‌టివో బాగ్యలక్ష్మి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలింది. చీరాల కార్యాలయ ఉద్యోగులు ఏళ్ల తరబడి ఇక్కడే తిష్టవేసి ప్రతి బిల్లుకూ పర్సంటేజిలు పెట్టి.. ఈ మేరకు ఇస్తేనే పనులు చేస్తున్నట్లు స్పష్టమైంది. ఈ మేరకు ఆర్‌డివో విచారణ అంశాలను జిల్లా కలెక్టర్‌కు నివేదించారు. ఈ నివేదిక ఆధారంగా కలెక్టర్ కఠినచర్యలు తీసుకున్నారు. ఎస్‌టివో భాగ్యలక్ష్మిని డైరెక్టర్ ట్రెజరీకి సరెండర్ చేస్తూ.. సస్పెండ్ చేయాలని, ఆరుగురు ట్రెజరీ ఉద్యోగులను చీరాల నుంచి దూర ప్రాంతానికి బదిలీ చేస్తూ వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఈ శాఖ ఉన్నతాధికారులకు సిఫార్సు చేశారు.

వైసిపి జిల్లా నేతలతో నేడు జగన్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

వెళ్లే వారెవరు? ఒంగోలు నియోజకవర్గంలో ఆయన వెంట జనసేనలో చేరేవాళ్లు? ఎవరన్న దానిపై పార్టీ ఇప్పటికే కూపీ లాగుతోంది. భవిష్యత్‌లో పార్టీని బలోపేతం చేయాల్సిన అంశాలపైనే ఈ భేటీలో చర్చ సాగనుంది. ఆయన వల్ల జరిగే నష్టం వీలైనంత మేరకు తగ్గించాలన్నదే అధిష్టానం వ్యూహంగా కనిపిస్తోంది. ఇప్పుడు పోటీ చేసిన నేతల్లో కొందరు బాలినేని సూచనతో ఆఖరు నిమిషంలో టిక్కెట్టు పొందారు. వీరి పయనం ఎలా ఉంటుందో చూడాలి. నిన్నటివరకూ బాలినేనితో టచ్‌లోనే ఉన్నారు. అధిష్టానానికి విధేయులుగా ఎవరు ఉన్నారని తేల్చే పనిలోనూ పార్టీ వర్గాలున్నాయి. ఇక జిల్లా అధ్యక్షుడిగా ప్రస్తుతం జంకె వెంకటరెడ్డి ఉన్నారు. ఆయన కూడా తనకు విరామం ఇవ్వాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా అధ్యక్షుడిగా దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేరును అందరూ సూచిస్తున్నారు. ఆయన యువ ఎమ్మెల్యేగా ఉత్సాహంగా ఉండటంతో పాటు జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కూడా పార్టీకి విధేయురాలిగా ఉన్నారు. పార్టీకి అన్ని విధాలా అండదండగా ఉండాలంటే బూచేపల్లి తప్ప మరొకరు కష్టమని మిగతా నేతలు కూడా పార్టీ అధిష్టానం పెద్దలకు చెబుతున్నారు. ఏదేమైనా శుక్రవారం నాడు పార్టీ అధ్యక్షుడు జగన్ నిర్వహించే భేటీలోనే పార్టీ సారథ్యంతో పాటు మిగతా విషయాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ భేటీకి ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఇన్‌ఛార్జిలందరినీ హాజరుకావాలని పార్టీ నుంచి వైసిపి నేతలకు కబురు వచ్చింది.

పాఠశాలలను కాపాడాలి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

117 జీవోను రద్దుచేసి ప్రాథమిక పాఠశాలలను కాపాడాలని ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, రాష్ట్ర కౌన్సిలర్ వి.రాజకుమార్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పలు పాఠశాలను సందర్శి ఎపిటిఎఫ్ సభ్యత నమోదు కార్య క్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవి. సుబ్బయ్య, పాకల శ్రీని వాసులు, మండల నాయకులు కె.రామమోహన్, గాలి శ్రీకాంత్, కనిగిరి జోన్ నాయకులు సాల్మన్, పి. మాలకొండయ్య, హజరత్ రెడ్డి, జి. రామ కృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సిఎస్‌పురం ఎస్ఐగా సుమన్

ప్రజాశక్తి-సిఎస్.పురం

సిఎస్‌పురం ఎస్ఐగా ఆర్.సుమన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది ఎస్ఐకు స్వాగతం పలికారు. బాధ్యతలుఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

అప్పీలు నోటీసు

ఒంగోలు ఫ్యామిలీ జిల్లా జడ్జి వారి కోర్టులో

A.S.NO.56/2024

మధుర హరిచరణి ....అప్పిలెంట్

వర్సెస్

కె.రాఘవేంద్రరావు, వగయిరా ....రెస్పాండెంట్లు

To,

కె.వాసుదేవి, భర్త హరిబాబు, ద్రోణాదుల గ్రామం, మార్టూరు మండలం,ప్రకాశం జిల్లా. (ప్రస్తుతం బాపట్ల జిల్లా)

పై తెలిపిన కోర్టువారి ఎదుట పై తెలిపిన అప్పిలెంట్, పై తెలిపిన నంబరు అప్పీలులో తనకు రావలసిన ఆస్తిలో భాగపంపిణీ కోరుచూ అద్దంకి సీనియర్ సివిల్ కోర్టు వారి దావా ఓ.యస్.1/2017 నంబరులోని తేది 08-04-2024 తీర్పును set aside చేయించమని దాఖలు చేయగా, సదరు అప్పీలు మీ నోటీసు నిమిత్తం పై తెలిపిన కోర్టువారి యెదుట తేది 17-10-2024కి వాయిదా అయివున్నది. ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు వున్ననూ పై తెలిపిన కోర్టువారి యెదుట తేది 17-10-2024న ఉదయం 10:30 ని.లకు హాజరుపడి మనవి చేసుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు అప్పీలును తీర్మానించెదరు అని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వులతో //

ఒంగోలు,

తేది19-09-2024. ఇట్లు

మొలకలపల్లి అజయ్ బాబు,

గుంటూరు రామమూర్తి,

అప్పిలెంట్ తరపు న్యాయవాదులు, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 173/2022

ఎర్రమూరి జాష్ణవి మరియు ఇంకొకరు ..వాదులు

వర్సస్

ఎర్రమూరి బాలమ్మ మరియు వగైరాలు..ప్రతివాదులు

To

ప్రతివాదులందరి చిరునామా

D3)బొర్రా రమణమ్మ భర్త రామాంజనేయులు, హిందూ, వయస్సు 48 సంవత్సరాలు, గృహిణి,హౌస్ నెం 2-45, రెడ్డిచెర్ల, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

D6)ఎర్రమూరి హైమావతి తండ్రి లేట్ నడిపి ఎర్రన్న అలియాస్ ఎర్రన్న, హిందూ, వయస్సు 38 సంవత్సరాలు,హౌస్ నెం 6-13-42, యాదవ స్ట్రీట్, గిద్దలూరు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

D7)ఎర్రమూరి శ్రీనివాసులు తండ్రి లేట్ నడిపి ఎర్రన్న అలియాస్ ఎర్రన్న, హిందూ, వయస్సు 34 సంవత్సరాలు,హౌస్ నెం 6-13-42, యాదవ స్ట్రీట్, గిద్దలూరు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాదులు మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 26-09-2024న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ : 18-09-2023 ఇట్లు

మోడీ పిచ్చయ్య యాదవ్,

వాదుల పరం అడ్వకేట్, గిద్దలూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A No. 243/2024

I.A No. 658/2023

A.S No. /2024

గంగినేని యోగమ్మ & వగైరా ..పిటీషనర్లు

Vs

కొలిశెట్టి రామాంజనేయులు & వగైరాలు ..రెస్పాండెంట్లు

To:

శిఖాకొల్లి అరుణ, W/o. శ్రీనివాసరావు, **R/o.** డోర్ నెం.32-251/2/2, సాయి నగర్, అద్దంకి టౌను, అద్దంకి మండలం బాపట్ల జిల్లా.

మీరు పై కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన మీకు నోటీసు జారి నిమిత్తము శ్రీ కోర్టు వారు తేది.**1-10-2024** న ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టులో స్వయంగా గానీ లేక ఏజెంటు ద్వారా గానీ హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలసినది లేని ఎడల మీరు పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 1-10-2024

ఇట్లు

శ్రీ జిటి శివ శర్మ

అప్పీలెంట్ తరపు అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.

స్థలం: దరిశి

తేది: 19-09-2024

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P No. 7/2024

O.S No. 98/2016

చందోలు పద్మావతి ..డి.హెచ్.ఆర్

Vs

మోటమర్రి మారుతిరావు ..జె.డి.ఆర్

To:

మోటమర్రి మారుతిరావు, S/o. కోటేశ్వరరావు, **R/o.** తూర్పు గంగవరం గ్రామం, తాళ్ళూరు మండలం, ప్రకాశం జిల్లా.

మీరు పై కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన మీకు నోటీసు జారి నిమిత్తము శ్రీ కోర్టు వారు తేది.**24-10-2024** న ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టులో స్వయంగా గానీ లేక ఏజెంటు ద్వారా గానీ హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలసినది లేని ఎడల మీరు పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 24-10-2024

ఇట్లు

శ్రీ జిటి శివ శర్మ

డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.

స్థలం: దరిశి

తేది: 19-09-2024

నోటీసు

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No :5/2022

IN

O.S.No: 25/2002

Between :

మాకినేని శ్రీనివాసరావు ...డి.హెచ్.ఆర్

మరియు

కామినేని రంగారావు వగైరాలు ...జె.డి.ఆర్ లు

To:

1.కామినేని రంగారావు తండ్రి హనుమయ్య వైదన కొప్పెరపాడు గ్రామం, పోస్టు బల్లికురవ మండలం బాపట్ల జిల్లా జె.డి.ఆర్ నెంబరు 1

2. మాదాల పద్మావతి భర్త శేషారావు ప్రస్తుత నివాసం రామ్ నగర్ అద్దంకి గ్రామం, పోస్టు మండలం బాపట్ల జిల్లా .... జె.డి.ఆర్ నెంబర్ 3

3. జాస్తి రామకోటయ్య తండ్రి నారాయణ రిటైర్డ్ ఎంప్లాయ్ అద్దంకి గ్రామము పోస్టు మండలం బాపట్ల జిల్లా జె.డి.ఆర్ నెంబర్ 4

పై నెంబర్ ఇపిలో డి.హెచ్.ఆర్ తను జె.డి.ఆర్ నెం1 నుండి పొందిన తేది:20-11- 1999 తాలూకు సేల్ అగ్రిమెంట్ షరతుల ప్రకారం పై కోర్టు వారు ఇచ్చిన డిక్రీ ప్రకారం రిజిస్టర్డ్ సేల్ డీడ్ వ్రాసి ఇవ్వమని కోరుచూ మీపై దాఖలు కాబడిన పిటిషన్ లో మీకు ముందుగా ఆర్డర్ 21 రూల్ 22 సి పి సి ప్రకారం హేతువు నోటీసు పంపమని కోరుచూ దాఖలు కాబడిన పై పిటిషన్ నందు మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసులు జారీ చేయవలసినదిగా కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు.ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల24-10-2024వ తేది ఉదయం 10:30 ని. లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి.

18-09-2024 ఇట్లు

పంచాగ్నుల రమేష్, అడ్వకేట్

అద్దంకి, బాపట్ల జిల్లా

సెల్ : 9948788290

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम / **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : మెస్సర్స్ సత్య ఎంటర్‌ప్రైజెస్, ప్రొ॥ **అడవి శ్రీనివాసరావు,** తండ్రి : నారాయణమూర్తి, డి.నెం. 27-12-38, ఆలీబాగ్ వీధి, గోల్డెన్ పెవిలియన్ హోటల్ ప్రక్కన, గవర్నర్‌పేట, విజయవాడ - 520002. **అడవి శ్రీనివాసరావు,** తండ్రి : నారాయణమూర్తి, డి.నెం. 1240/102, అనూటెక్స్ దగ్గర, భవానీ నగర్, మల్కాజ్‌గిరి రంగారెడ్డి జిల్లా - 500047. **అడవి శ్రీనివాసరావు,** డి.నెం. 20-3/1-93, జి.ఎఫ్-3, శివసదనం, అయోధ్యానగర్, విజయవాడ - 520003. **శ్రీమతి నంబూరి వెంకట పద్మజ,** భర్త : నంబూరి రమేష్‌బాబు, డి.నెం. 16-11-14, పాపరాజుతోట, రామస్థూపం దగ్గర, చీరాల టౌన్, ప్రకాశం జిల్లా. **శ్రీమతి నంబూరి వెంకట పద్మజ,** భర్త : నంబూరి రమేష్‌బాబు, డి.నెం. 16-11-14, తిమ్మసముద్రం పోస్టు, నగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీమతి నంబూరి వెంకట పద్మజ గారికి కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 09-05-2017** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 29-08-2017** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 09-05-2017** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

షెడ్యూల్ -ఎ : గుంటూరు జిల్లా, పెదకాకాని గ్రామ పంచాయితీ, డి.ఆర్.నెం. 10ఎ, ప్లాట్ నెం. 146 కి చెందిన 200 చ॥గ॥ల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ భూమి. **హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 145, **పడమర :** ప్లాట్ నెం. 167, **ఉత్తరం :** ప్లాట్ నెం. 147

తేది : 09-09-2024 **అధీకృత అధికారి**

ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

St. ANN'S COLLEGE OF ENGINEERING & TECHNOLOGY

(Accredited by NBA, IE(I) & NAAC with 'A' Grade; Permanently Affiliated to JNTUK)

CHIRALA - 523 187, Prakasam District; Phone No. 08594 - 247500; www.sacet.ac.in

SPOT ADMISSIONS INTO 1st YEAR B. TECH. ON 25-09-2024

Spot Admissions will be held at the college campus from 10:00 am to 4:00 pm on 25-09-2024 to fill up the following unfilled seats in "A" Category. The candidates of OC/BC/SC/ST/EWS who have not taken admission in any college so far and qualified in APEAPCET-2024 or qualifying Intermediate or 10+2 and not secured less than 45% for OC or 40% for BC/SC/ST marks in that order of preference are eligible for spot admissions.

B. Tech. - Branches	CIV	CSE	AIM	IOT	ECE	EEE	MEC
Vacancy Position	01	--	--	--	--	--	04
NOT REPORTED	05	03	02	02	07	05	01

PRINCIPAL

For Further Details Contact: 9848051026; 9848370999; 9000021179

కొమరోలు ఎస్ఐగా వెంకటేశ్వర నాయక్

వెంకటేశ్వర నాయక్

ప్రజాశక్తి - కొమరోలు

కొమరోలు నూతన ఎస్సైగా వెంకటేశ్వర నాయక్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో వీఆర్‌లో ఉన్న వెంకటేశ్వర నాయక్ ఎస్పీ ఆదేశాలతో కొమరోలు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ రావు వెలిగండ్లకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు పర్యవేక్షిస్తానన్నారు. అన్ని గ్రామాలు పర్యటించి, పట్టణంలోని ట్రాఫిక్ రూల్స్‌ను ప్రజలు పాటించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలతో ప్రేమగా మెలుగుతూ రాజకీయాలకు అతీతంగా లాండ్ ఆర్డర్ పాటిస్తానని ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ తెలిపారు.

తర్లుపాడు ఎస్ఐగా బ్రహ్మనాయుడు

ఎస్ఐ బ్రహ్మనాయుడు

ప్రజాశక్తి-తర్లుపాడు

తర్లుపాడు ఎస్ఐగా బి.బ్రహ్మనాయుడు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో ఇదే జిల్లాలోని దోర్నాల, గిద్దలూరు తదితర పోలీస్ స్టేషన్లో పని చేశారు. పనిచేసిన చోట ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి మంచి అధికారిగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు పార్టీల ముఖ్య నాయకులు నూతన ఎస్సైని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

నాగులవరం ఉన్నత పాఠశాల, కంభం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు వన్యప్రాణి సంరక్షణ పర్యావరణ పరిరక్షణ గూర్చి అవగాహన కల్పించారు. మిషన్ లైఫ్‌లో భాగంగా సుస్థిర జీవన విధానంపై బాధ్యత కలుగచేయుటకు నల్లమల పెద్దపులు అభయారణ్యం సందర్శనం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా దోర్నాల గణపతి చెకపోస్ట్ వద్ద ప్లాస్టిక్ మేనేజ్‌మెంట్ గూర్చి విషయాలు తెలుసుకొంటారు. శ్రీశైలం రోడ్డులోని తుమ్మలబైలు, ఏకోటూరిజం, సున్నిపెంట బయోల్యాబ్ సందర్శిస్తారు.

తల్లితో సహజీవనం.. కూతురిపై లైంగిక వేధింపులు

ఇద్దరిపై ఫోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

తల్లితో సహజీవనం చేస్తూ కూతురిని లైంగికంగా వేధిస్తున్న వ్యక్తిపై, దీనికి ప్రోత్సహిస్తున్న తల్లిపై పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. శింగరాయకొండ పరిధిలోని బాలాజీ నగర్‌కు చెందిన మహిళ పదేళ్లుగా ఓ వ్యక్తితో సహజీవనం చేస్తోంది. ఈమెకు ఇద్దరు కుమార్తెలు కాగా ఒక మైనర్. బాలిక ఈనెల 10వ తేదీన ఊరు వదిలి వెళ్ళిపోయింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి ఫోన్ డేటా ఆధారంగా పిఠాపురంలో బాలికను అదుపులోకి తీసుకొని ఇంటి నుంచి వెళ్లిపోవాల్సిన అవసరం ఏముంది అనే కోణంలో విచారించారు. దీంతో తన తల్లి సహకారంతో తన మారుతండ్రి చేస్తున్న లైంగిక వేధింపులు విషయం బయట పడింది. మారుతండ్రి నన్ను ప్రతిరోజూ లైంగికంగా వేధించేవాడని బాలిక పేర్కొంది. వేధింపులు తారా స్థాయికి చేరడంతో తల్లికి చెప్పినా మారుతండ్రి మాయలోపడి అతడినే ప్రోత్సహించడంతో తాను ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక ఊరు వదిలి వెళ్లిపోయానని పోలీసులకు వివరించింది. దీంతో ఎస్ఐ బి.మహేంద్ర తల్లి, మారుతండ్రిపై ఫోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. కందుకూరు కోర్టుకు హాజరు పరిచి ఒంగోలు జైలుకు పంపించినట్లు తెలిపారు. బాలికను వేధించిన సదరు వ్యక్తి గతంలోనూ ఇలాంటి సంఘటనకు పాల్పడి ఉన్నాడని తమ విచారంలో తేలిందని, కుల సంఘాన్ని అడ్డం పెట్టుకొని చలామణి అవుతూ ఇలాంటి వాటికి పాల్పడుతున్నట్లు తెలిపారు. పూర్తి స్థాయి విచారణ చేపట్టి కఠిన శిక్ష పడేలా చూస్తామని ఎస్ఐ బి.మహేంద్ర తెలిపారు. నిందితులకు కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాలు కోరుతున్నాయి.

వైరల్ జ్వరంతో బాలిక మృతి

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

సునీత (ఫైల్ ఫొటో)

మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన విద్యార్థిని కొలకలూరి సునీత వైరల్ జ్వరంతో గురువారం మృతి చెందింది. సునీత ఉప్పుగుండూరులోని ఝాన్సీ ఒకేషనల్ కళాశాలలో నర్సింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఆరోగ్యం సరిగా లేకపోవడంతో గత ఐదు రోజులనుండి ఒంగోలు సూర్య వైద్యశాలలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. వైరల్ జ్వరం కంట్రోలు కాక మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. చిన్నారి తల్లిదండ్రులు నాగార్జున, విజయ భారతిలకు ఇద్దరు కుమార్తెలు. కాగా కూలీపనులు చేసుకుంటూ కుమార్తెలను బాగా చదివించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో చేతికంది వచ్చిన కన్నకూతురు కళ్ల ముందే మృతి చెందడంతో కన్నీరు మున్నీరుగా విలపించారు.

ఉప్పుగుండూరులో విజృంభించిన విషజ్వరాలు

గ్రామంలో ప్రజలు జ్వరాలతో బెంబేలెత్తిపోతున్నారు. ప్రతి ఇంటిలో ఇద్దరు, ముగ్గరు విషజ్వరాలతో బాధపడుతున్నారు. ఒంగోలు, గ్రామంలో ప్రయివేట్ ఆస్పత్రిల్లో వైద్యం చేయించుకుంటున్నారు. కొంతమందికి మలేరియా కొందరు డెంగ్యూ జ్వరాలతో బాధపడుతున్నారు. సమస్యలు పరిష్కరించాలని పారిశుధ్య కార్మికులు గత పదిరోజులుగా విధులకు హాజరు కావడంలేదు. దాంతో గ్రామంలో చెత్త చెదారంతో సైడుకాలువలన్నీ మురుగుతో నిండిపోయి ఉన్నాయి. పారిశుధ్యం పడకేయడంతో జ్వరాలు మరింత ప్రబలే ప్రమాదం ఉంది. వైద్యసిబ్బంది గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు అందచేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

మండలంలోని కనపర్తి గ్రామస్థులు వరద బాధితుల కోసం గురువారం విరాళాలు సేకరించారు. ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు సీఎం సహాయనిధికి నిధులు అందించేందుకు గ్రామస్థులు, ఉద్యోగులు విరాళాలు సేకరణకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం కూడా వసూలు చేసి ఈ నిధిని శాసనసభ్యుల ద్వారా ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు.

రాళ్లగుట్టలో పడిఉన్న మృతదేహం

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

పొదిలి: బైక్‌పై అతివేగంగా వస్తూ కంట్రోల్ కాక రోడ్డు పక్కన ఉన్న బండరాళ్ల మధ్య పడటంతో యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకోగా గురువారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు.. కొనకనమిట్ల మండలం చింతగుంట గ్రామానికి చెందిన ఆదిమూలం సుధీర్ (27) సుమారు ఐదు రోజుల కిందట తన భార్యతో కలిసి వల్లాయపాలెంలోని అత్తగారింటికి వచ్చాడు. బుధవారం పొదిలిలోని బాప్టిస్ట్ పాలెంలో మిత్రుడి పెళ్లి ఉందని వచ్చాడు. అదే రోజు సాయంత్రం 6:30 గంటల సమయంలో భార్యకు ఫోన్ చేసి కూతురుకి నూడిల్స్ తెమ్మంటావా అని అడిగాడు. తరువాత రాత్రి 8 గంటల సమయంలో భర్త ఇంటికి రాకపోవడంతో భార్య చింతకుంటలో ఉన్న అత్తగారికి ఫోన్‌చేసి అడిగింది. అక్కడికి రాలేదని చెప్పడంతో సుధీర్ ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు మద్యం దుకాణాలు, రెస్టారెంట్లు వద్ద వెతికారు. గురువారం ఉదయం ఐదు గంటల సమయంలో మరిపూడి గ్రామానికి చెందిన వ్యక్తి మర్రిపూడి-వల్లయపాలెం రోడ్డులో రాళ్లగుట్ట మధ్యలో ఉన్న మృతదేహాన్ని గుర్తించాడు. సుధీర్ కుటుంబ సభ్యులు పరిశీలించి మృతుడు సుధీర్‌గా గుర్తించారు. అతివేగంగా బైక్ నడపడం వల్లే కంట్రోల్ చేయలేక రోడ్డు పక్కన ఉన్న మట్టి గుట్ట ఎక్కించడంతో అదుపుతప్పి పడినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు.

ఘర్షణలకు పాల్పడిన ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-పెద్దారవీడు

పెద్దారవీడు మండలంలోని రాజంపల్లి పొలం తగాదాలో ఘర్షణ పడిన ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. కొన్ని రోజుల క్రితం పొలం విషయంలో ఇరువర్గాలు ఘర్షణపడిన సంఘటనలో పలువురికి గాయాలైన సంగతి తెలిసిందే. తెలిపారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మార్కాపురం డిఎస్పీ, యర్రగొండపాలెం సిఐ ప్రభాకర్‌ల పర్యవేక్షణలో తన సిబ్బందితో ప్రత్యేక బందంగా ఏర్పడి నిందితులను గురువారం కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

పేదల కడుపు నింపేందుకే అన్నా క్యాంటీన్లు

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

గిద్దలూరు, మార్కాపురంలలో అన్నా క్యాంటీన్ల ప్రారంభం

ప్రజాశక్తి - గిద్దలూరు

పేదల కడుపు నింపేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్‌లను తిరిగి ప్రారంభించినట్లు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో 2వ దశలో భాగంగా అన్న క్యాంటీన్‌ను రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో టిడిపి హయాంలో కొనసాగిన అన్నా క్యాంటీన్లును వైసిపి ప్రభుత్వం మూసివేసి పేదల కడుపు కొట్టిందన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారంగా అన్నా క్యాంటీన్‌లను ప్రారంభించడం

గిద్దలూరులో అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

మార్కాపురంలో అన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్యే కందుల

జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం ఆయన క్యాంటీన్ సిబ్బందితో కలిసి భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు జట్పీటీసీ మధుసూదన్ యాదవ్, నంది శ్రీనివాసులు, కమతం శ్రీనివాసులు, కటికే యోగానంద్, ఆకుల నాగేష్, బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం: మార్కాపురం పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిర్మించిన అన్నా క్యాంటీన్‌ను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలితో ఉన్న పేదల కడుపు నింపడమే తమ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం అన్న క్యాంటీన్ మూసివేసి పేదల కడుపు మాడ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణ, జనసేన ఇన్చార్జి ఉమ్మడి కాశీనాథ్, బిజెపి ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

క్షతగాత్రుడిని వైద్యశాలకు తరలిస్తున్న 108 సిబ్బంది

బైక్‌ను ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

యువకుడు మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ జాతీయ రహదారి పరిధిలోని కలికివాయి వద్ద మోటార్ బైకును శ్రీకష్ణ ట్రావెల్స్‌కు చెందిన బస్సు ఢీకొనడంతో యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. టంగుటూరు గ్రామానికి చెందిన కొమ్మి సంతోష్ (28) జాతీయ రహదారి పక్కనే టిఫిన్ కొట్టు పెట్టుకొని కుటుంబంతో జీవనం సాగిస్తున్నాడు. మంచినీళ్ల కోసం మోటార్ సైకిల్ మీద బబుల్ తీసుకుని వెళుతుండగా బెంగళూరు నుంచి విజయవాడకు వెళుతున్న శ్రీకష్ణ ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు మోటార్ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో కొమ్మి సంతోష్ రోడ్డు మీద దూరంగా పడిపోయాడు. తలకు తీవ్ర గాయం కాగా జాతీయ రహదారి అంబులెన్స్‌లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఘటన స్థలాన్ని ఎస్సై బి.మహేంద్ర, ఏఎస్ఐ మహబూబ్ బాషా పరిశీలించారు. ఎస్ఐ బి.మహేంద్ర బస్సును పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

వెన్నంపల్లెలో చోరీ

ప్రజాశక్తి-కొమరోలు

మండలంలోని వెన్నంపల్లె గ్రామంలో గురువారం రాత్రి దొంగలు హల్చల్ చేశారు. రాయపాటి భాస్కర్ రెడ్డి ఇంట్లో బీరువా పగలగొట్టి అందులోని 4 తులాల బంగారం, రూ.80 వేల నగదు అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా కొమరోలు మండలంలో వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పది రోజుల క్రితం ఎంపీటీసీ ఇంట్లో చోరీ చేశారు.

దావా సమను

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:35/2009

బిట్వీన్

కట్టా రామకోటమ్మ (డైడ్) యల్ఆర్స్

కట్టా నరసింహారావు వగైరాలు ... వాదులు

వర్సెస్

చింతకాయల రామకోటయ్య (డైడ్) యల్ ఆర్స్

పులగల సీతారాములు వగైరాలు మరియు ఇతరులు

.....ప్రతివాదులు 1టు 18

టు

1. కట్టా తిరుపతమ్మ

తండ్రి లేటు చంద్రమౌళి

పాదర్తి గ్రామం పోస్టు,

కొత్తపట్నం మండలం,

ప్రకాశం జిల్లా,ఒంగోలు (డిఎంసి)

(11 వ ప్రతివాది)

పై నెంబరు దావాను వాదులు దావా పరిహారములు పొందునిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీరు 11 వ ప్రతివాది అయి ఉండి ఇందును గురించి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా దావా సమన్లు జారీ చేయవలసినదిగా కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనాను అభ్యంతరములు ఉన్న యెడల 14-10-2024 వ తేదీ ఉదయం 10-30 ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు తెలుపవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి **ఇట్లు**

19-09-2024 **పంచాగ్నుల రమేష్**

అడ్వకేట్

అద్దంకి,బాపట్ల జిల్లా

సెల్ : 9948788290

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రైతులు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు బత్తుల హనుమంతరావు బాపట్ల ఆర్డీఓ గంధం రవీందర్‌కు వినతి పత్రం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడిచి పోయిన రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని అన్నారు. 2వ జోన్ మాగాణి భూములకు ఏప్రిల్ ఆఖరు వరకు సాగర్ జలాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20వేలు నగదు వెంటనే విడుదల చేయాలని కోరారు. 2023లో ఖరీఫ్, రబీలో వేసిన పంటలకు, తుఫాన్ వల్ల పంటలు నష్ట పోయిన రైతులకు పంట భీమా పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి రైతుకు సమగ్ర ఉచిత పంటల భీమా అమలు చేయాలని కోరారు. వ్యవసాయ మోటార్లకు, గృహ నిర్మాణాలకు స్మార్ట్ మీటర్లు పెట్టె పథకాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భూ యజమాని సంతకంతో ప్రమేయం లేకుండా వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని అన్నారు. ఇనాం భూములకు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. బ్యాంకుల్లో రుణాలు వెంటనే మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాల వలన పంటలు సక్రమంగా పండకపోవడం, పండిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు, కౌలు రైతులు అధిక వడ్డీలకు తెచ్చి తీర్చలేక తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని కోరారు. రైతులకు ప్రభుత్వమే యూరియా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పి సాంబశివరావు, కృష్ణమూర్తి, ఎనికపాటి రాంబాబు, బొడెంపూడి సూరిబాబు, మోహనరావు, కోటేశ్వరరావు, గాడిపర్తి శివనాగేశ్వరరావు, జంపని శ్రీనివాసరావు, గొట్టిపాటి శేషాద్రి పాల్గొన్నారు.

ఆర్‌డిఓకు వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

పంగులూరు : అర్హులైన కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు వేమూరి సునంద బాబు డిమాండ్ చేశారు. మండలంలో 70 శాతం భూమిని కౌలు రైతులే సాగు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం మాత్రం కౌలు రైతులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ఒకవైపు ప్రభుత్వం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వమని ఆదేశిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం అమలు చేయడం లేదని ఆరోపించారు. కొద్ది రోజుల్లో ఖరీఫ్ సీజన్ పోయి రబీ సీజన్ రాబోతుందని అన్నారు. అయినా కూడా ఇంతవరకు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం శోచనీయమని అన్నారు. రెక్కల కష్టంపై ఆధారపడి జీవించే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేకపోతే వ్యవసాయం చేసే పరిస్థితి లేదని అన్నారు. ప్రభుత్వం కౌలు రైతులకు రాయితీలు ఇస్తున్నప్పటికీ అవి పొందాలంటే కౌలు గుర్తింపు కార్డులతో ముడిపడి ఉన్నాయని చెప్పారు. అధికారులు తక్షణమే అర్హులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోతే ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

చెకుముకి పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

సైన్స్‌లో ప్రతిభ గుర్తించేందుకే 'చెకుముకి'

ప్రజాశక్తి - నిజాంపట్నం

సైన్స్‌లో విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు చెకుముకి సైన్స్ పోటీలు దోహదం చేస్తాయని ఎంఈఓ శేషు గోపాలం అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే 'చెకుముకి సైన్స్ సంబరాలు -2024' పోస్టర్‌ను ఎంఆర్‌సి వద్ద ఎంఈఓ శేషు గోపాలం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో 8, 9, 10 తరగతులు చదివే విద్యార్థులకు సైన్స్ ప్రతిభా పాటవాలను వెలికితీసే విధంగా చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉంటుందన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌ను పాఠశాల స్థాయిలో సెప్టెంబర్ 25న, మండల స్థాయిలో అక్టోబర్ 1న, జిల్లా స్థాయిలో అక్టోబర్ 27న, రాష్ట్రస్థాయిలో నవంబర్ 9,10 తేదీల్లో జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలో పాల్గొని మంచి ప్రతిభ కనబర్చాలని సూచించారు. కార్యక్రమంలో జెవివి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దబ్బుకూటి హరిబాబు, ప్రసాద్, చంద్రయ్య, కుమార్, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య, యుటిఎఫ్ అధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి గణేష్, నిజాంపట్నం జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

కొండయ్యకు చెక్కు అందిస్తున్న సత్యసాయి ప్రతినిధులు

విద్యార్థుల సాయం ఆదర్శనీయం

ప్రజాశక్తి - చీరాల

సాటి వారికి సాయ పడాలని చిన్న నాటి నుండే విద్యార్థులకు అలవాటు చేయడం అభినందనీయమని శ్రీ సత్య సాయి పాఠశాల విద్యార్థులు ఆదర్శమని ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య అన్నారు. స్వర్ణ రోడ్డులోని శ్రీ సత్యసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు వరద బాధితులను ఆదుకునేందుకు సేకరించిన రూ.50వేల విరాళంను ముఖ్యమంత్రి సహాయ నిధికి జమ చేసేందుకు చెక్కు రూపంలో శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్యకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఇలాంటి ఉదాత్తమైన విలువలను పెంపొందించడం పట్ల స్కూలు యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

మండల స్థాయి ఆటల పోటీలు

ప్రజాశక్తి - చీరాల

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ -14, అండర్ -17 బాల, బాలికల ఆటల పోటీలు మండలంలోని జాండ్రపేట ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం ప్రారంభం కానున్నట్లు హెచ్ఎం పెనుగొండ పూర్ణచంద్రరావు తెలిపారు. మండలంలోని రకాల యాజమాన్యాల క్రింద పనిచేస్తున్న ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. 20న కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, యోగ, 21న అన్ని రకాల అథ్లెటిక్ ఈవెంట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు ఈ రెండు రోజులపాటు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య, ఎంఇఒ హజరవుతారని ఎస్‌జిఎఫ్ఐ మండల కన్వీనర్ కె రాణి తెలిపారు. వివరాలకు 94906 89216 నంబర్లో సంప్రదించాలని సూచించారు.

వరద బాధితులను ఆదుకోవాలి

సిఎం చంద్రబాబుకు ఎంఎల్ఎ నరేంద్రవర్మ వినతి

ప్రజాశక్తి - కర్లపాలెం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ గురువారం కలిశారు. నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలను సీఎంకు వివరించారు. నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలిపేందుకు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. తుఫాను ప్రభావంతో వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. నష్ట పోయిన ప్రతి ఒక్కరికి అండగా ఉండాలని కోరారు. వరద సమయంలో అనుక్షణం ప్రజలను అప్రమత్తం చేసి రైతాంగానికి తోడుగా నిలిచామని వివరించారు. మంత్రులు, జిల్లా అధికార యంత్రాంగం కంటిమీద కునుకు లేకుండా రాత్రి, పగలు తేడా లేకుండా పనిచేశామని అధినేతకు తెలిపారు. నియోజకవర్గంలోని పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేసేలా చూడాలని కోరారు. తుఫాన్, వరదల కారణంగా తీవ్ర నష్టం చవిచూడాల్సి వచ్చిందని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నిలిపేందుకు సహకారం అందించాలని కోరారు. రోడ్లు, డ్రైన్లు, సాగు నీటి కాలువలు, మురుగునీటి పారుదల కాల్వలు అభివృద్ధికి నిధులు

సిఎం చంద్రబాబుకు వినతి పత్రం ఇస్తున్న నరేంద్రవర్మ

ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న నరేంద్ర వర్మ

ప్రజాసమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - కర్లపాలెం

ప్రజల సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ అని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో అధికారులతో కలిసి ప్రజా దర్బార్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గురువారం ప్రజా దర్బార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ల ఎలాంటి భరోసా లభించక సామాన్యులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని అన్నారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక ప్రజలు ఇబ్బంది పడ్డారని అన్నారు. తమ ప్రభుత్వంలో నేరుగా ప్రజలు అధికారులను కలవడంతో సమస్యలు పరిష్కరించ గలుగుతున్నట్లు తెలిపారు. పెన్షన్ల కోసం వృద్ధులు, వికలాంగులు, మహిళలు, ఉద్యోగాల కోసం యువత, విద్య, వైద్య సాయం కోసం సామాన్యులు, తాము ఎదుర్కొంటున్న కష్టాల నుంచి గట్టెక్కేందుకు తరలివస్తున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

పాత మద్రాస్ రోడ్డును అభివృద్ధి చేయాలి

మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి ఎంఎల్ఎ ఏలూరి వినతి

ప్రజాశక్తి - ఇంకొల్లు, పర్చూరు

పాత మద్రాస్ (గుంటూరు, ఒంగోలు వయా పత్తిపాడు) రోడ్డును జాతీయ రహదారిగా అభివృద్ధి చేయాలని ఆర్‌అండ్‌బి మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డిని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు కోరారు. సెక్రటేరియట్లోని ఆర్ అండ్ బి మంత్రి కార్యాలయంలో ఆయనను కలిశారు. గుంటూరు, ఒంగోలు వయా పత్తిపాడు రోడ్డు అభివృద్ధితో ఈ ప్రాంత రూపురేఖలు మారుతాయని అన్నారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. పాత మద్రాస్ రోడ్డు అభివృద్ధి చేయడంతో ఒంగోలు, గుంటూరు రవాణా వ్యవస్థ మెరుగు పడుతుందని అన్నారు. ఈ రహదారి అభివృద్ధి వల్ల ఒంగోలుకు గుంటూరు త్వరితగతిన గమ్యస్థానానికి చేరే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పాత మద్రాస్ రోడ్డు అభివృద్ధి చెందితే రహదారి ప్రాంతంతోపాటు తీర ప్రాంత గ్రామాలకు రవాణా వ్యవస్థ సులభతరం అవుతుందని తెలిపారు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న నేషనల్ హైవేపై వాహనాల రద్దీ తగ్గి రవాణా సులభతరం అవుతుందని అన్నారు. ఈ రహదారి నిర్మాణం వల్ల ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రమాదాలను అరికట్టేందుకు దోహదం చేస్తుందని అన్నారు. పర్చూరు, ఇంకొల్లు ప్రాంతాల్లో అత్యధికంగా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అన్నారు. రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇంకొల్లు, పర్చూరు రోడ్డుపై శీతల గడ్డంగులు అత్యధికంగా ఉన్నాయని అన్నారు. రైతుల పంట ఉత్పత్తులను తరలించేందుకు ఈ రహదారి అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ రహదారి నిర్మాణంతో ప్రజలకు రైతాంగానికి ఉపయుక్తంగా ఉంటుందని, అన్ని రహదారులకు ఈ రహదారి అనుసంధానంగా నిలుస్తుందని వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు.

మంత్రికి వివరిస్తున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కమిషనర్

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఒంగోలులోని మున్సిపల్ పాఠశాలల విద్యార్థులకు గురువారం ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పివిఆర్ బాలుర పాఠశాల, పివిఆర్ బాలికల పాఠశాల, రాంనగర్ మున్సిపల్ హైస్కూల్, డిఆర్ఆర్ఎం హైస్కూల్, బాలాజీనగర్ హైస్కూల్‌లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు జరిగాయి. ఆటల పోటీలలో భాగంగా వాలీబాల్, కబడ్డీ, పరుగుపందెం, షాట్‌పుట్ పోటీలు నిర్వహించారు. క్రీడా పోటీలు పివిఆర్ బాలుర పాఠశాల ప్రాంగణంలో జరిగాయి. కమిషనర్ కె వెంకటేశ్వరరావు టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పివిఆర్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక, హెల్త్ ఆఫీసర్ మనోహర్‌రెడ్డి, శానిటరి సూపర్ వైజర్ ఎన్ పిచ్చయ్య, శానిటరి ఇన్స్‌పెక్టర్ షేక్ బాబ్జీ పాల్గొన్నారు.

పౌష్టికాహార పక్షోత్సవాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని గోళ్లవిడిపి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో గురువారం పౌష్టికాహార పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడీఎస్ సూపర్ వైజర్ కెవి సుబ్బమ్మ మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు. తద్వారా పిల్లలు ఆరోగ్యకరంగా పుడతారని చెప్పారు. స్థానికంగా దొరికే మునగాకులో ఎక్కువ పోషక విలువలు ఉంటయని తెలిపారు. మునగాకు ఆరోగ్యానికి మంచిదన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఫోర్టిఫైడ్ రైస్‌ను అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కొత్త గోళ్లవిడిపి ఎంయూపి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలు నాయక్, సైన్సు ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఏఎన్ఎం పుల్లమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు మూర్తమ్మ, గీత, ఆశా కార్యకర్త శారమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తాటిపర్తి

కార్యకర్తలకు అండగా ఉంటా..

ఎమ్మెల్యే తాటిపర్తి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఆయన యర్రగొండపాలెం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ధైర్యంగా ఉంటాలన్నారు. ఏ చిన్న అవసరం వచ్చినా తనకు సమాచారం చేరవేస్తే ఆ సమస్యను పరిష్కరించేందుకు ముందుంటానని తెలిపారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం పుల్లలచెరువు మండలం అక్కపాలెం తాండాలో టిడిపి కార్యకర్తల దాడిలో తీవ్రంగా గాయపడి యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్సలు పొందుతున్న వైసీపీ సానుభూతిపరులైన వడిత్యా వర్షాబాయి, బ్రహ్మం నాయక్ దంపతులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, వైసీపీ మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ రామావత్ అరుణాబబాయి, నాయకులు పాల్గొన్నారు.

ఒక్క ఇంటి కోసం డ్రెయిన్ నిర్మాణం

- నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మిస్తున్నవైనం
- స్థానికులు వద్దన్నా..
  పనులు ప్రారంభించిన ఒంఎంసి అధికారులు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

అది హౌసింగ్ బోర్డు కాలనీ అప్రువుల్ లే అవుట్. అక్కడ ఒక వీధిలో మాస్టర్ ప్లాన్ ప్రకారం ఇళ్లకు వెనుక వైపున డ్రెయినేజీ ఉంది. అక్కడ ప్రజలంతా ఆ డ్రెయిన్‌నే వినియోగించుకుంటున్నారు. అయితే కొత్తగా కట్టిన ఓ ఇంటికి ముందు వైపున డ్రెయిన్ నిర్మించేందుకు నగరపాలక సంస్థ అధికారులు సిద్ధమయ్యారు. దాదాపు రూ.2 లక్షలకు పైగా ప్రజా ధనం వెచ్చించి ఒక్క ఇంటి కోసం డ్రెయినేజీ కడుతున్నారు. దీన్ని స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని పాలటెక్నిక్ కళాశాల చివర బైపాస్ వద్ద ఓ వీధిలో 10 అడుగుల రోడ్డు ఉంది. ఆ వీధిలో ప్రజల వాడుక నీరు బయటకు వెళ్లేందుకు గాను హౌసింగ్ బోర్డు మాస్టర్‌ప్లాన్ నిబంధనల ప్రకారం కొన్నేళ్ల కిందట ఇళ్లకు వెనుక వైపున మురుగు కాలువ కట్టారు. ఇప్పుడు ఆనిబంధనలను కాదని, అందుబాటులో ఉన్న డ్రెయినేజీని పక్కన పెట్టి ఓ వ్యక్తి ఇంటి కోసం ముందువైపున ఉన్న రోడ్డును తవ్వి కాలువ కడుతున్నారు. అందుబాటులో ఉన్న 10 అడుగుల రోడ్డులో సుమారు 3 అడుగుల మేర రోడ్డును తవ్వి కాలువ కడితే మిగిలిన ఏడు అడుగుల రోడ్డులో ఆవీధిలోకి కనీసం ఆటోలు, అంబులెన్స్ కూడా వెళ్లే పరిస్థితి లేదు. ఈ విషయం మీద స్థానిక ప్రజలు కొద్ది రోజుల కిందట నగరపాలక సంస్థకు చెందిన గత కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కాలనీలో ఇళ్లకు వెనుక వైపున ఉన్న మురుగు కాల్వనే అందరి వినియోగానికి ఉపయోగించాలని, ముందువైపున కాలువ కట్టవద్దని కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లారు. కాలువ నిర్మాణం పేరుతో

డ్రెయిన్ నిర్మిస్తున్న దృశ్యం

రెండువైపులా రోడ్డును తవ్వితే వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని కమిషనర్‌కు వివరించారు. అయినా కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు స్థానికుల మాట వినకుండా హౌసింగ్ బోర్డు కాలనీ నిబంధనలను అతిక్రమించి అక్కడ కాలువ కడుతున్నారు. ఒక్క ఇంటి కోసం కాలువ కట్టడం వెనుక అధికార పార్టీ నేతల ఒత్తిడి ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై స్థానికులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఒక్క వ్యక్తి ప్రయోజనం కోసం ఆగమేఘాలమీద కొత్త కాలువ నిర్మాణం చేయడాన్ని తప్పుపడుతున్నారు. నగరంలోని అనేక మురికి వాడల్లో డ్రెయినేజీ వసతి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి చోట మురుగు కాలువలు కట్టకుండా హౌసింగ్ బోర్డులో ఒక్క వ్యక్తి కోసం రూ.2 లక్షలకు పైగా ప్రజాధనాన్ని వెచ్చించి కాలువ కట్టడం పట్ల పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మెప్మా అర్బన్ మార్కెట్ పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

స్థానిక కొత్త కూరగాయల మార్కెట్ సమీపంలో మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. అర్బన్ మార్కెట్‌లో అమ్మకానికి ఉంచిన ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు వ్యాపారాలు చేసేవారికి స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి నగరపాలక సంస్థ తరుపున బిజినెస్ కాంప్లెక్స్ నిర్మిస్తామని తెలిపారు. మార్కెట్‌లో గురువారం ఒక్కరోజే రూ.1.40 లక్షల వ్యాపారం జరిగిందని మెప్మా సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో మెప్మా పీడీ టి రవికుమార్, కొండయ్య పాల్గొన్నారు.

యర్రగొండపాలెం నియోజకవర్గంలో..

రోడ్ల నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరు

పంచాయతీరాజ్ డీఈఈ సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో రోడ్ల నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు నుంచి టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ప్రత్యేక చొరవతో రూ.15 కోట్లు మంజూరైనట్లు పంచాయితీ రాజ్ డీఈఈ ఎం సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ పెద్దారవీడు మండలంలోని బి చెర్లోపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డుతో పాటు డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రూ. 30 లక్షలు, బద్వీడు గ్రామంలో సిమెంట్ రోడ్డుతో పాటు డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రూ.20 లక్షలు, బోయల గుంపలకు రూ. 10 లక్షలు, చట్లమిట్లకు రూ.10 లక్షలు, కంభంపాడుకు రూ. 20 లక్షలు, దేవరాజుగట్టుకు రూ. 20 లక్షలు, గొబ్బూరుకు రూ.20 లక్షలు, మద్దలకట్టకు రూ.30 లక్షలు, పెద్దారవీడుకు రూ.40 లక్షలు, పుచ్చకాయలపల్లి రూ.5 లక్షలు, రామాయపాలెంకు రూ.5 లక్షలు, రేగుమానిపల్లికి రూ.20 లక్షలు, ఎస్ కొత్తపల్లికి రూ.10 లక్షలు, సానికవరం రూ.15 లక్షలు, తంగిరాలపల్లి రూ.20 లక్షలు, తోకపల్లి రూ.20 లక్షలు, పెద్దదోర్నాల మండలంలో చిన్నదోర్నాలకు రూ. 10 లక్షలు, చిన్నగుడిపాడుకు రూ. 10 లక్షలు, పెద్దదోర్నాలకు రూ. 95 లక్షలు, గంటావానిపల్లికి రూ. 20 లక్షలు, జమ్మిదోర్నాలకు రూ. 10 లక్షలు, కటకానిపల్లికి రూ. 10 లక్షలు, నల్లగుంట్లకు రూ. 10 లక్షలు, పెద్దబొమ్మలాపురంకు రూ. 10 లక్షలు, వై చెర్లోపల్లికి రూ. 30 లక్షలు, యడవల్లికి రూ. 20 లక్షలు, పుల్లలచెరువు మండలంలోని చాపలమడుగుకు రూ. 30 లక్షలు, గంగవరం రూ. 10 లక్షలు, ఐటివరం రూ. 10 లక్షలు, కవలకుంట్ల రూ. 20 లక్షలు, కొమరోలు రూ. 10 లక్షలు, మల్లాపాలెం రూ. 20 లక్షలు, మానేపల్లి రూ.10 లక్షలు, మర్రివేముల రూ. 10 లక్షలు, ముటుకుల రూ. 30 లక్షలు, నాయుడుపాలెం రూ. 10 లక్షలు, నరజాములతాండా రూ. 20 లక్షలు, పెద్దపిఆర్‌సి రూ. 10 లక్షలు, పిడికిటివానిపల్లి రూ. 10 లక్షలు, పుల్లలచెరువు రూ. 35 లక్షలు, రాచకొండ రూ. 10 లక్షలు, శతకోడు రూ. 15 లక్షలు, సుద్దకురవతాండా రూ. 10 లక్షలు, త్రిపురాంతకం మండలంలోని దూపాడు రూ.30 లక్షలు, డివిఎన్ కాలనీ రూ. 5 లక్షలు, ఎండూరివారిపాలెం రూ. 10 లక్షలు, జి ఉమ్మడివరం రూ. 10 లక్షలు, గొళ్లపల్లి రూ. 10 లక్షలు, కె అన్నసముద్రం రూ. 10 లక్షలు, కంకణాలపల్లి రూ.15 లక్షలు, కేశినేనిపల్లి రూ. 10 లక్షలు, లేళ్లపల్లి రూ. 20 లక్షలు, మేడపి రూ. 20 లక్షలు, మిరియంపల్లి రూ. 10 లక్షలు, ముడివేముల రూ. 20 లక్షలు, నడిగడ్డ రూ. 10 లక్షలు, ఒడ్డుపాలెం రూ. 10 లక్షలు, పి అన్నసముద్రం రూ. 10 లక్షలు, రాజుపాలెం రూ. 10 లక్షలు, రామసముద్రం రూ. 10 లక్షలు, సంగంతాండా రూ. 10 లక్షలు, సోమేపల్లి రూ. 20 లక్షలు, త్రిపురాంతకం రూ. 40 లక్షలు, విశ్వనాథపురం రూ. 10 లక్షలు, యర్రగొండపాలెం మండలంలోని అమానుగుడిపాడు రూ. 20 లక్షలు, బోయలపల్లి రూ. 20 లక్షలు, గంగపాలెం రూ. 20 లక్షలు, గోళ్లవిడిపి రూ. 10 లక్షలు, గురిజేపల్లి రూ. 20 లక్షలు, గుర్రపుశాల రూ. 20 లక్షలు, కాశికుంట తాండా రూ. 20 లక్షలు, కొలుకుల రూ. 20 లక్షలు, మొగుళ్లపల్లి రూ. 20 లక్షలు, నరసాయిపాలెం రూ. 20 లక్షలు, తమ్మడపల్లి రూ. 10 లక్షలు, వాదంపల్లి రూ. 10 లక్షలు, వీరభద్రాపురం రూ. 15 లక్షలు, వెంకటాద్రిపాలెం రూ. 10 లక్షలు, యర్రగొండపాలెం 1.40 కోట్లు కలిపి మొత్తం నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి రూ. 15 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. వెంటనే పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌గా నారాయణ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-మార్కాపురం

కమిషనర్ నారాయణ

మార్కాపురం మున్సిపల్ కమిషనర్‌గా డివిఎస్ నారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో జిల్లాలోని కనిగిరి, గుంటూరు జిల్లాలోని దాచేపల్లిలో కమిషనర్‌గా పనిచేశారు. ప్రస్తుతం విజయవాడలోని మున్సిపల్ ప్రధాన కార్యాలయం నుండి మార్కాపురం మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వచ్చారు. తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నీటి ఎద్దడి లేకుండా తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఎస్‌పి దామోదర్‌కు మొక్క అందజేస్తున్న ఎస్ఐ శ్రీరామ్

కనిగిరి ఎస్ఐగా శ్రీరామ్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి ఎస్ఐగా తుళ్లూరు శ్రీరామ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ త్యాగరాజు విఆర్‌కు బదిలీ అయ్యారు. దీంతో ఆయన స్థానంలో విఆర్‌లో ఉన్న శ్రీరామ్ కనిగిరి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీరామ్‌ను కనిగిరి పట్టణ నాయీ బ్రాహ్మణ సేవాసంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎస్ఐ శ్రీరామ్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఎస్ఐను సన్మానించిన వారిలో నాయీ బ్రాహ్మణ సేవాసంఘం నాయకులు చింతలపూడి తిరుపాలు, ఆర్‌వి.నారాయణ, పతకమురి సాయి కిరణ్, ద్రోణాదుల మధు, చెరుకూరి బాల రంగయ్య, నారాయణ, రాంబాబు, ఈదర రవికుమార్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు. టిడిపి నాయకులు సద్గురు, గుడిపాటి ఖాదర్, నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, పైకం మాలకొండ రెడ్డి తదితరులు ఎస్ఐను కలిసి సన్మానించారు.

ఎస్‌పి, ఎమ్మెల్యేను కలిసిన ఎస్ఐ

కనిగిరి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీరామ్ ఎస్‌పి దామోదర్, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.



కందులకు చెక్కు అందజేస్తున్న దృశ్యం

వరద బాధితుల కోసం సాయం

ప్రజాశక్తి-మార్కాపురం

విజయవాడలో ఇటీవల వరదలకు సర్వం కోల్పోయిన బాధితులకు ఆర్థిక సాయంగా మార్కాపురంలోని కమలా విద్యా సంస్థలు తరపున పెనుగొండ పవన్‌కుమార్ రూ. లక్ష చెక్కును మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి గురువారం అందించారు. ఈ మేరకు కందుల కమలా విద్యా సంస్థల అధినేత పవన్‌కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో కమలా జూనియర్ కాలేజి, కమలా హైస్కూల్ ప్రిన్సిపల్స్‌తోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ఐరన్ సెల్ఫ్ బహుకరిస్తున్న ఉపాధ్యాయులు శివరామకృష్ణ

సైన్స్ ల్యాబ్‌కు ఐరన్ సెల్ఫ్ బహూకరణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు కె శివరామకృష్ణ ఈనెల 30న ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాల ప్రయోగశాలకు జీవ శాస్త్ర నమూనాలను భద్రపరిచేందుకు వీలుగా ఇనుప అలమరాను హెచ్‌ఎం కె అరుణ కుమారికి అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ 35ఏళ్లకు పైబడి సైన్సు ఉపాధ్యాయులుగా విద్యార్థులను తీర్చిదిద్దటమే కాక విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల్లో జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించిన శివరామకృష్ణ సేవలను ప్రశంసించారు. అనంతరం ఆయనకు జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు వి శ్రీనివాసరావు, రెడ్డి సుధాకరరావు, పి సుబ్బారావు, కె శివరామకృష్ణ, కె కుటుంబరావు, ఎపి ఎస్ఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుర్రం మురళి మోహన్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి - యద్దనపూడి

యద్దనపూడికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కందుల కోటేశ్వరరావు (87) గురువారం మృతి చెందారు. ఆయన రిటైర్ అనంతరం వివిధ ధార్మిక సంస్థల్లో పని చేశారు. మృతునికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆయన అంత్యక్రియలు గురువారం నిర్వహించారు. ఆయన శిష్యులు, నాయకులు నివాళి అర్పించారు.

కోటేశ్వరరావు (87)

విజృంభిస్తున్న చికున్‌గున్యా..

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని పాత మాగులూరులో చికెన్ గునియా వ్యాధి విజృంభిస్తోంది. గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలో ప్రతి కుటుంబంలో ఒకరిద్దరు వ్యాధి బారిన పడుతున్నారు. గ్రామంలో ఈ వ్యాధి సోకి నెలకుపైనే అవుతుందని వ్యాధి బారిన పడిన వారు చెబుతున్నారు. ఈ వ్యాధికి గురైన వారికి జ్వరం సోకటం, కాళ్లు వాపు, కీళ్ల నొప్పులు రావడంతో కర్రలు పట్టుకుని నడుస్తున్నారు. మరికొందరు మంచానికి పరిమితం అవుతున్నారు. గ్రామ సచివాలయంలోని క్లినిక్ వైద్య సిబ్బంది మందులు, ఇంజక్షన్లు ఇచ్చినప్పటికీ వ్యాధి తగ్గుముఖం పట్టడం లేదు. గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో పారిశుధ్యం లోపం కారణంతోనే వ్యాధి సోకిందని వైద్యులు చెబుతున్నారు. అంతేగాక గ్రామంలోని ప్రతి వీధిలో పంచాయతీ అధికారులు ఎలాంటి బ్లీచింగ్ పౌడర్, పాకింగ్ పనులు చేపట్టలేదు. ఇటీవల మండల కేంద్రమైన సంతమాగులూరులో మండల పరిషత్ అధికారులు స్వచ్ఛత హీ సేవ ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో పారిశుధ్యంపై నోడల్ అధికారులను నియమించారు. వారు ఏ గ్రామంలో కూడా పారిశుధ్య పనులకు శ్రీకారం చుట్టినట్లు కనపడటం లేదు. ఇప్పటికైనా సర్పంచి, సంబంధిత అధికారులు గ్రామంలో పేరుకుపోయిన పారిశుధ్య పనులు చేపట్టాలని, చికెన్ గునియా వ్యాధి సోకిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మిన్నేకల్లులో 20న ప్రజా వేదిక

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని మిన్నేకల్లు గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం ఉదయం వంద రోజుల టిడిపి కూటమి ప్రభుత్వ పాలనపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధ్యక్షతన ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ జి లక్ష్మీదేవి తెలిపారు. వివిధ గ్రామాల ప్రజలు ప్రజావేదిక పిర్యాదుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి సర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది హాజరు కావాలని కోరారు.

పందిళ్లపల్లిలో పౌష్టికాహార మాసోత్సవాలు

వేటపాలెంలో మహిళలకు సీమంతం చేస్తున్న అంగనవాడీ కార్యకర్తలు

ప్రజాశక్తి - వేటపాలెం

చిన్న పిల్లలు దృఢంగా ఉండాలంటే తృణధాన్యాలు తప్పనిసరిగా తీసుకోవాలని ఎసిడిపిఓ ఎం సుచిత్ర తెలిపారు. ఐసిడిఎస్ వేటపాలెం ప్రాజెక్టు పరిధిలోని పందిళ్ళపల్లి పంచాయతీలో గురువారం జరిగిన పౌష్టికాహార మాసోత్సవంలో ఆమె మాట్లాడారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారాన్ని పిల్లలకు తప్పనిసరిగా పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా అంగనవాడి కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి అభినందించారు. చిన్నపిల్లల బాగుంటేనే దేశ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. అనంతరం బియ్యం, కందిపప్పు, నూనె, బాల సంజీవిని కిట్స్, బాలామృతం, పాలు, గుడ్లు పంపిణీ చేశారు. గర్భిణీ మహిళలకు సీమంతం, చిన్న పిల్లలకు అన్నప్రాసనం చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సజ్జా పుష్పవల్లి, హెచ్డి ఇమాంబి, ఎఎన్ఎం విజయ్ కుమారి, ఎంఎస్‌కెలు గాయత్రి, భవాని, అంగనవాడి కార్యకర్తలు ఎస్ పద్మ, పి సుజాత, జి పద్మ, హెప్సిబా, సీయోను కుమారి, షకీలా పాల్గొన్నారు.

కర్లపాలెం : పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని సిడిపిఓ లక్ష్మీపార్వతి అన్నారు. మండలంలోని పాతనందయపాలెంలో ఐసీడీస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పౌష్టికాహార మసోత్సవాలు సందర్భంగా చిరుదాన్యాలతో చేసిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక పోషకాలు కలిగిన పౌష్టికాహారం తీసుకుంటే గర్భిణులు, బాలింతలు, బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. బాలికలకు రక్తహీనత లక్షణాలు నివారణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో ఐసీడీస్ సూపర్వైజర్ సౌజన్య, సర్పంచ్ కావూరి చిట్టెమ్మ, ఎంఎల్‌హెచ్ పి లావణ్య, ఎంఎస్ కె ఆనంద కుమారి, కార్యదర్శి మురళీ కృష్ణారెడ్డి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆహార పదార్థాలు పరిశీలిస్తున్న కర్లపాలెం సిడిపిఓ లక్ష్మీపార్వతి

హ్యాండ్ వాష్ స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని అక్కాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం భవనం బద్రిరెడ్డి తన తల్లి, దండ్రులు భవనం వెంకటేశ్వరరెడ్డి, రత్తమ్మ జ్ఞాపకార్థం చెల్లించిన మార్జిన్ మనితో ఐటిసి అనుబంధ సంస్థ ఫినిష్ సొసైటి ఆర్థిక సహకారంతో హ్యాండ్ వాష్ స్టేషన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాన్న భోజనం సమయంలో విద్యార్థులు చేతులు, ప్లేట్లు శుభ్రం చేసుకోవడానికి నూతనంగా నిర్మించిన 6 కుళాయిలతో కూడిన హాండ్ వాష్ స్టేషన్ హెచ్‌ఎంతో పాటు ఫినిష్ సొసైటి ప్రాజెక్టు మేనేజర్ రాజ ప్రారంభించారు. స్వచ్ఛంద సంస్థల ఆర్థిక సహకారంతో తాను పని చేసిన ప్రతి పాఠశాల్లో విద్యా అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచిగా ఎదగాలని అన్నారు. ఫినిష్ సొసైటి ప్రాజెక్ట్ టీం లీడర్ రాజా మాట్లాడుతూ హెచ్‌ఎం బద్రిరెడ్డి గతంలో ఆదినారాయణపురంలో పని చేసిన రోజుల్లో 12టాప్‌లతో అక్కడ నిర్మిచామని, విద్యార్థుల అందరు చదువుతో పాటు చిన్నప్పటి నుండే సేవా గుణాన్ని అలవాటు చేసుకోవాలని చెప్పారు. ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు. తరచూ చేతులు శుభ్రం చేసికోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసులరెడ్డి, అనురాధ, బాలసుబ్రహ్మణ్యం, ఖమరున్నిసా బేగం పాల్గొన్నారు.

హాండ్‌వాష్ స్టేషన్ ప్రారంభిస్తున్న హెచ్‌ఎం బద్రిరెడ్డి

మంత్రిని కలిసిన వెంకటేశ్వర ఆలయ కమిటీ ప్రతినిధులు

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి - నగరం

స్థానిక శ్రీగిరిపురంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ప్రతినిధులు మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిశారు. ఆలయానికి విద్యుత ట్రాన్స్‌ఫార్మర్ లేకపోవడంతో పెళ్లిళు చేసుకునే పేదలకు జనరేటర్ రూపంలో అధిక భారం అవుతుందని తెలిపారు. తమ ఆలయానికి విద్యుత్ త్రీఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన మంత్రి సత్యప్రసాద్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌కు సమస్య వివరించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఆలయ కో చైర్మన్ తూనుగుంట్ల జగదీష్ కుమార్, సెక్రటరీ ఎల్లాప్రగడ సీతాపతి, చింతల వెంకట శేష సాయి ప్రసాద్, మట్ట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపుతున్న అన్నదానం

ప్రజాశక్తి - చీరాల

అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని, పేదల కడుపు నింపుతుందని కామాక్షి కేర్ హాస్పటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాల పాత భవనం ద్వారం వద్ద ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు ప్రతి రోజూ శ్రీ చైతన్య నిత్య అన్నదానం వెంకన్నబాబు ఆధ్వర్యంలో వైద్యశాల అధికారిణి డాక్టర్ సుభాషిణి సూచనలతో నిర్వహిస్తున్నారు. శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ సహకారంతో గురువారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో నిత్య అన్నదానం నిర్వాహకులు నారాయణం వెంకన్నబాబు, వెన్నెలకంటి శర్మ, నగిల్ల రమేష్ పాల్గొన్నారు.

భోజనం వడ్డీస్తున్న డాక్టర్ తాడివలస దేవరాజు

సమావేశంలో డుమా పిడి వి రవికుమార్

వ్యవసాయంలో విత్తనశుద్ధి పాటించాలి

ప్రజాశక్తి - కారంచేడు

వ్యవసాయంలో రైతులు విత్తన శుద్ధి పాటించాలని పర్చూరు ఎడిఎ ఎం మోహనరావు సూచించారు. మండలంలోని స్వర్ణ గ్రామంలో గురువారం పొలంబడి నిర్వహించారు. రైతులు వ్యవసాయంలో వరి పంటలో విత్తన శుద్ధి పాటించాలని వీటితో పాటు ఎరువులు, యాజమాన్య పద్ధతులు, కలుపులో యాజమాన్యం పద్ధతులు ఎలా పాటించాలో రైతులకు వివరించారు. వరి పంటలో విత్తన శుద్ధి పాటించడం వలన 40 రోజుల్లో వచ్చే తెగుళ్లను నివారించవచ్చని చెప్పారు. పంట నమోదు కార్యక్రమాన్ని ఈనెల 23 వరకు పొడిగించినట్లు చెప్పారు. రైతులు పంట వేసే సమయంలో దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని, ఈకేవైసీ చేయించాలని తెలిపారు. ఈ పంట నమోదు చేయించుకోవడం వలన రైతులకు ఉచిత పంటల భీమా, ధాన్యం సేకరణ ప్రక్రియ, పంటకోత ప్రయోగాల్లో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎఒ కిషోర్ బాబు, వ్యవసాయ అధికారులు దుర్గాప్రసాద్, శారద, కిషోర్ పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎడిఎ మోహనరావు

ఉపాధి పనులపై సామాజిక వేదిక

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలో జరిగిన గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై మండల స్థాయి ప్రజా వేదిక సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి డ్వామా ప్రాజెక్ట్ డైరక్టర్ వి రవి కుమార్ హాజరై మాట్లాడారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోషల్ ఆడిట్ ప్రజా వేదిక సందర్భంగా మండలంలోని 14పంచాయతీల్లో గత ఏడాది కాలంగా జరిగిన ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి నీరుకట్టు వాసు బాబు, ఎంపిడిఓ లక్ష్మీనారాయణ, అబ్బాట్ సిబిపి ఎం ఈశ్వర్, బాపట్ల క్లస్టర్ ఎపిడి సువార్త, హెచ్‌ఆర్ మేనేజర్ చంద్రశేఖర్, సోషల్ ఆడిట్ అధికారులు, ఎపిఓ బుల్లయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మంత్రి గొట్టిపాటి

- చిన్నారి వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం
- ప్రజావేదికకు పోటెత్తిన అర్జీదారులు
- అధికారుల అలసత్వంపై ఫిర్యాదులు
- వినతులు స్వీకరించి పరిష్కారం చూపిన నేతలు

వినతులు స్వీకరిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

నాలుగేళ్ల తన పాపకు చిన్నమెదడు ఎదుగుదల లేదని, కూర్చోవడం, నడవడం, మాట్లాడటం లేదని, వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లమని వైద్యులు చెబుతున్నారని, ఈపాటికే పాప వైద్యం కోసం రూ.లక్షల ఖర్చుచేశామని, ఇక తమ వద్ద డబ్బులు లేవని, తమను ఆదుకొని బిడ్డ వైద్యం కోసం సాయం చేయాలని తిరుపతి జిల్లా నాయుడు పేటకు చెందిన బి రంజిత్ టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజావేదికలో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను వేడుకున్నారు. పాప పరిస్థితి చూసిన చలించిపోయిన మంత్రి వెంటనే వారికి రూ.20వేల ఆర్థిక సాయం అందించారు. మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రజావేదికకు వచ్చిన అర్జీదారుల నుండి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎంఎల్‌సి అశోక్ బాబు, ఎంఎల్‌ఎ బూర్ల రామాంజినేయులు అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహింపట్నం మండలం కొండపల్లికి చెందిన తలారి రంగారావు తాను మాల కులంకు చెందిన వాడనని, 2018లో టాటా హిటాచీ ఎక్స్కవేటర్ కొనుగోలు చేసి వైసీపీ నాయకుడు జి కొండూరు ఎంపీపీ వేముల కొండ తిరుపతిరావు, వేములకొండ సాంబశివరావుకు నెలకు రూ.1.40లక్షల చొప్పున అద్దెకు నిమిత్తం ఇచ్చినట్లు తెలిపారు. 2022 ఫిబ్రవరి తరువాత అద్దె చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నట్లు పిర్యాదు చేశారు. తాను అద్దె అడిగితే చెల్లించేది లేదని, బండి ఇచ్చేది లేదని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. మాల, మాదిగలు అంటూ బూతులు తిడుతూ భయపెడుతున్నారని ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలానికి చెందిన చుంటు సీతమ్మ తన భూమిని ఆన్‌లైన్ ఎక్కించకుండా అధికారులు తాత్సారం చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పిర్యాదు చేశారు. తమ సమస్య పరిష్కరించకుండానే పరిష్కరించామని మెసేజ్ పంపుతున్నారని తెలిపారు. యునైటెడ్ ఎలక్ట్రసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సభ్యులు గతంలో అనేక సంవత్సరాలు వాచ్ అండ్ వార్డులుగా పనిచేస్తూ ఐటిఐ అర్హత ఉన్నవారిని షిఫ్ట్ ఆపరేటర్లుగా నియమించాలన్న కోర్టు ఆదేశాల మేరకు తాము స్కిల్ ఆపరేటర్లుగా నియమింపబడ్డట్లు తెలిపారు. కాని స్కిల్ వర్కర్లకు ఇస్తున్న వేతనం కాకుండా వాచ్ మెన్‌కు ఇస్తున్న జీతం కంటే తక్కువ వేతనం ఇస్తున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. తమకు స్కిల్ ఆపరేటర్లకు అందే జీతం ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తి మండలానికి చెందిన మాలేపాటి రవీంద్ర తమ సొంత మండలంలో వైసిపికి చెందిన వారిని స్థానిక ఎంఎల్ఎ తన వర్గంగా చేర్చుకుని టీడీపీని రెండు వర్గాలుగా చీల్చి పార్టీకి, తమకు తీవ్ర ద్రోహం చేస్తున్నారని పిర్యాదు చేశారు. ఆయన వ్యవహారశైలితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, టిడిపి కోసం అహర్నిశలు కష్టపడి నేడు నిస్సహాయ స్థితిలో ఉన్నామని పేర్కొన్నారు. 42ఏళ్లుగా టీడీపీని నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరారు. ఏలూరు జిల్లా నిడమ్మర్రు మండలం ఆమదాలపల్లి గ్రామం పరిధిలో తమ భూమి 4.55 సెంట్లు ముదునూరి గోపాలకృష్ణంరాజు కుమార్తె దివ్య కబ్జా చేశారని, దీనిపై కోర్టుకు వెళ్లగా ఆ భూమి తమకే అప్పగించాలని, వారిని ఖాళీ చేయించాలని కోర్టు ఆదేశించినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని ఓగిరాల మహేష్ బాబు ప్రజావేదికలో మంత్రి వద్ద తన ఆవేదనను వ్యక్తం చేశారు. ట్రాన్స్ ఫార్మర్, కరెంట్ స్థంభాలు, సర్వీస్ నెంబర్ కోసం 16ఏళ్ల నుండి తిరుగుతున్నానని, ఎందరో అధికారులు మారుతున్నారు కాని తనకు మాత్రం పనులు జరగడంలేదని, తిరగ్గా తిరగ్గా ట్రాన్స్ ఫార్మర్, లైన్ బిగించారు కని సర్వీస్ నెంబర్ ఇవ్వలేదని, సర్వీస్ నెంబర్ ఇప్పించి న్యాయం చేయాలని మంత్రి గొట్టిపాటికి అట్లూరి వేణు గోపాల్, అటలూరి భాస్కర్ కోరారు. విజయనగరం జల్లా నెల్లిమర్ల మండలం మధుపాడ గ్రామానికి చెందిన ఎన్ శ్రీనివాసరావు తమ గ్రామంలోని సర్వే నెంబర్ 1లోని 8.13 సెంట్ల భూమిలో 1.30 సెంట్లను బీసీ కాలనీకి కేటాయించగా మిగతా భూమిని 22ఏలో పెట్టారని, దాంతో క్రయ విక్రయాలు ఆగిపోయి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. నంద్యాల పట్టణానికి చెందిన ఎన్ రమాదేవి తమకు వారసత్వంగా వచ్చిన నాలుగు సెంట్ల స్థలం కాజేసేందుకు కె నారాయణరెడ్డి ప్రయత్నించగా తాము కోర్టును ఆశ్రయించగా తమకే అనుకూలంగా తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. తమ స్థలం కాజేందుకు ప్రయత్నించిన నారాయణరెడ్డి మృతి చెందడంతో జి గణేష్ అనే మరో వ్యక్తి తమ స్థలాన్ని కాజేసీ సెటిల్ మెంట్‌కు రమ్మని బెదిరిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. 2018 డిస్సీ పిఇటి ఉపాద్యాయ పోస్టులు క్రీడా కోటాలో జిల్లా విద్యా శాఖ, కలెక్టర్ ధృవీకరించిన ప్రతిభా జాబితాలో మొదటి స్థానంలో ఉన్న తనకు ఆపాయింట్ మెంట్ ఆర్డర్ ఇచ్చి 4 రోజులు పాఠశాలకు వెళ్లి ఉద్యోగం చేసిన తరువాత తనను ఆపీ అక్రమంగా ఈ మహేష్ అనే వ్యక్తికి ఉద్యోగం ఇచ్చారని, ఈ అక్రమానికి పాల్పడిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కె సురేష్ కుమార్ బంధు ప్రీతితో తనకు అన్యాయం చేశారని, ఈ అక్రమ నియామకంపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజవర్గం కంబదూరు మండలం కూరాకులపల్లికి చెందిన గాజుల పుష్పవతి కోరారు. నెల్లూరు జిల్లా కోవూరు కో ఆపరేటీవ్ షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు 230మంది తాము షుగన్ ఫ్యాక్టరీలో కన్సాలిడేట్ ఎన్ఎంఆర్‌లుగా గత 40ఏళ్లుగా పనిచేసి ఉన్నామని, యాజమాన్యం ఫ్యాక్టరీని 2013లో మూసి వేశారని, కాని తమకు రావాల్సిన బకాయిలు ఇంకా ఇవ్వలేదని, తమకు రావాల్సిన బకాయిలు ఇప్పించి ఆదుకోవాలని కోరారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ రఫీ

ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - మేదరమెట్ల

హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్మూలనకు యువత కృషి చేయాలని ఎస్ఐ ఎస్‌కె మహ్మద్‌రఫి అన్నారు. స్థానిక సెయింట్ ఆర్నాల్డ్స్ పాఠశాల్లో హెచ్ఐవి, ఎయిడ్స్ అవగాహన సదస్సులో ఆయన గురువారం మాట్లాడారు. ఈ వ్యాధుల గురించి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కొందరు యువకులు మాదక ద్రవ్యాలకు బానిసలై విచ్చలవిడి శృంగారానికి పాల్పడుతున్నారని అన్నారు. తద్వారా చిన్న వయసులోనే హెచ్ఐవి, ఎయిడ్స్ బారిన పడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో హెల్ప్ టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్, ఉపాధ్యాయులు, హెల్ప్ ఎంఈఎ రాధ, డి భార్గవ్, హెల్ప్ అవుట్ రీచ్ వర్కర్స్ కె కృష్ణవేణి, కె దుర్గా, పి సువార్త, నయోమి, శారద పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ చక్రవర్తి

సెప్టిక్‌ట్యాంక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - చీరాల

సెప్టిక్ ట్యాంకు వాహనదారులు నిబంధనలు పాటించాలని కమిషనర్ చక్రవర్తి సూచించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో సెప్టిక్ ట్యాంకు వాహనదారులతో గురువారం సమావేశం నిర్వహించారు. రోజువారీ వచ్చే సీవేజ్ వాటర్‌ను రోడ్డు ప్రక్కన, ఏ ప్రాంతం నందు డంప్ చేయకుండా రామాపురము సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నందు ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్ఈపి (ఫీకల్ స్లడ్జ ట్రీట్మెంట్ ప్లాంట్)లో మాత్రమే డంప్ చేయవలని సూచించారు. అలా కాకుండా ఇష్టారీతిన సీవేజ్ వాటర్‌ను డంప్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సెప్టిక్ ట్యాంకు వాహనదారులు రామాపురం ఎఫ్ఎసిపి నందు అందుబాటులోని ప్లాంట్ ఏజెన్సీ ఇన్చార్జ్ 6302492122, డంపింగ్ యార్డు ఆఫీస్ ఇన్చార్జ్ పులి ఉదయ్ 7981288196 నంబర్లలో సంప్రదించాలన్నారు.

'ఇది మంచి ప్రభుత్వం'

ప్రజాశక్తి - వేమూరు

కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం' అనే పేరుతో తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లోకి తీసుకొని వెళ్లే కార్యక్రమం ఏడు రోజులపాటు జరుగుతుందని శాసన సభ్యులు నక్క ఆనందబాబు తెలిపారు. 20న భట్టిప్రోలు మండలం వెల్లటూరులో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

'ప్రమాణాలు చేస్తామనడం విడ్డూరం'

ప్రజాశక్తి - భట్టిప్రోలు

తిరుపతి లడ్డూ మాహా ప్రసాదం నాణ్యత కోల్పోయేలా చేసి తగిన శాస్తి పొందినా ఇంకా ప్రమాణాలు చేస్తామని అరవడం విడ్డూరంగా ఉందని జనసేన మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు సోమరౌతు అనూరాధ అన్నారు. దొంగే దొంగ అని అరిచినట్లు వైసీపీ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. వైసిపి విషప్రచారాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. చేసిన పాపాలు ప్రమాణాలు చేస్తే పోవని అన్నారు. వైసిపి చేసిన దుర్మార్గాలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తిరుమల లడ్డూ విశిష్టత గురించి తెలియని వ్యక్తులు చైర్మన్‌గా ఉంటే ఇలానే ఉంటుందన్నారు.

నీటి సమస్యపై వినతి పత్రం అందజేస్తున్న రైతు నాయకులు

సాగునీరు ఇవ్వాలని రైతుల ధర్నా

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక తహాశీల్దారు కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు కందిమూళ్ల రాంకోటేశ్వరావు మాట్లాడారు. రెండేళ్లుగా రైతులు అతివృష్టి, అనావృష్టితో నష్టపోయారని అన్నారు. గిట్టుబాటు ధరలు లేకపోవడం, ప్రకృతి వైపరీత్యాలతో తెగుళ్లకు పంట నష్టపోయారని అన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోవటానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. చివరి భూములకు నీటి సమస్య ఉందని అన్నారు. సాగర్ డ్యామ్ నిండా నీరు ఉన్నా ప్రస్తుతానికి ఇప్పటికీ ప్రభుత్వం చివరి భూముల్లో మాగాణి సాగుకు నీరు ఇస్తామని ప్రకటించలేదని అన్నారు. చివరి భూములకు నీరు అందించే విధంగా ప్రభుత్వం స్పందించి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఖాతాలో వ్యవసాయ రుణాలకు సంబంధించిన సున్నా వడ్డీ రాయితీని వెంటనే జమ చేయాలని కోరారు. రైతు సమస్యలపై డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని తహాశీల్దారుకు అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు నార్నె సింగయ్య, రైతు సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు మాదాల అంజయ్య, బెల్లం సాంబయ్య, అనేమ్ ఆదియ, ముప్పరాజు శ్రీనివాసరావు, బాచిన హనుమంతరావు, జరుగుల హరిబాబు, కౌలు రైతు సంఘం నాయకులు యేసయ్య, ప్రభుదాస్, సుందరరావు పాల్గొన్నారు.

ఆటలతో పాటు చదువులోనూ రాణించాలి

ప్రజాశక్తి - ముండ్లమూరు

విద్యార్థినీ, విద్యార్థులు ఆటలతో పాటు చదువుల్లోను రానించి పాఠశాలకు, తల్లి,దండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చి ఉన్నత పదవులు పొందాలని ఎంఈఓ ఎం వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక జెడ్‌పి పాఠశాలలో ఏర్పాటు చేసిన స్కూల్ గేమ్స్ పాఠశాల చైర్మన్ చొక్కా శేషయ్యతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ కమిటీ చైర్మన్ చొక్కా శేషయ్య మాట్లాడారు. లాంగ్ జంప్ (అండర్ 17బాలుర) మొద టి బహుమతి పూరిమెట్లకు చెందిన వి సతీష్ కు మార్, రెండో బహుమతి వై సాల్మన్, మూడో బహుమతి ముండ్లమూరుకు చెందిన టి చింటూ, లాంగ్ జంప్ అండర్ 14బాలికల విభాగంలో మొదటి బహుమతి ముండ్లమూరు ఎపి మోడల్ స్కూల్ విద్యార్థిని ఎస్‌కె సోఫియా, రెండో బహుమతి ముండ్లమూరుకు చెందిన జి శాన్వి, మూడో బహు మతి పి గంగజోష్ణ, యోగా అండర్ 17 బాలికల విభాగంలో మొదటి బహుమతి ముండ్లమూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, రెండో బహుమతి ముండ్లమూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు.

ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ

అద్దంకి : స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21న యోగా, షటిల్, చెస్, ఖో-ఖో పోటీలు తిమ్మాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతాయని, 23న కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు కాకానిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతాయని క్రీడా సమన్వయకర్త కుందా సుబ్బారావు తెలిపారు. నియోజకవర్గ అథ్లెటిక్స్ పోటీ లు 25న కాకానిపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో, 27న కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, షటిల్, యోగ, చెస్ ఆటలు సంతమాగులూరు మండలం ఏల్చూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతాయని తెలిపారు.

చీటింగ్ కేసులో మెప్మా ఆర్‌పి అరెస్ట్

ప్రజాశక్తి - రేపల్లె

చీటింగ్ కేసులో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో ఆర్‌పిగా పనిచేసిన షేక్ ముంతాజ్ బేగంను బుధవారం అరెస్టు చేసినట్లు సీఐ మల్లికార్జునరావు తెలిపారు. మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని చెప్పారు. ముద్దాయిని కోర్టుకు హాజరు పరచగా విచారించిన న్యాయమూర్తి 15రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

సిఐ మల్లిఖార్జనరావు

నేడు సిఎం చంద్రబాబు రాక

- నాగులుప్పపాడు మండలంలో ఇది మంచి ప్రభుత్వంకార్యక్రమం

- ఆకస్మికంగా ఖరారవ్వడంతో రాత్రి పూట నేతలు, అధికారుల హడావుడి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సిఎం చంద్రబాబు జిల్లా పర్యటన ఆకస్మికంగా ఖరారైంది. సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని నాగులుప్పల పాడు మండలంలో ఆయన 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో చేపట్టిన కార్యక్రమానికి హాజరు కానున్నారు. గురువారం రాత్రి 9 గంటల తర్వాత పర్యటన ఖరారైంది. జిల్లా అధికారులకు సమాచారం అందింది. దీంతో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్‌తో పాటు సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్.విజయ్ కుమార్ తదితరులు హడావుడిగా ఏర్పాట్లపై దృష్టి సారించారు.

పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలోని మద్దిరాలపాడులో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి రానున్న నేపథ్యంలో ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్, జిల్లా అధికారులు పరిశీలించారు. ఆనంతరం ముఖ్యమంత్రి గారి పర్యటన నిమిత్తం నియమించిన ప్రత్యేక అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు తెలియచేశారు. నాగులుప్పల పాడు మండలం, మద్దిరాల పాడు గ్రామంలో సభ, చదల వాడలోని సాయి విష్ణు విల్లాస్ చతుర్వాటిక హెలిప్యాడ్ ప్రదేశం, పార్కింగ్ ప్రాంతాలను, బారికేడ్ల ఏర్పాట్లు, సీఎం కాన్వాయ్ రూట్ మరియు చుట్టు ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ఇంకా తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీధర్ రావు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఒంగోలు డి.ఎస్.పి శ్రీనివాసరావు, ఏ ఆర్ డిఎస్పి చంద్రశేఖర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు రూరల్ సిఐ శ్రీకాంత్, తాలూకా సిఐ అజయ్ కుమార్, టూ టౌన్ సీఐ శ్రీనివాసరావు, చీమకుర్తి సీఐ సుబ్బారావు, సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, ట్రాఫిక్ సిఐ పాండురంగారావు,ఆర్ఐలు, రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, ఎస్సైలు మరియు తదితరులు ఉన్నారు.

25న చెకుముకి సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ సహకారంతో ఈ నెల 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు ఉన్నత పాఠశాలల్లో చెకుముకి సైన్స్ సంబరాలు ప్రారంభం కానున్నాయని జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండ్లా శ్రీనివాసులు, సిహెచ్. జయప్రకాష్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ చెకుముకి సైన్స్ సంబరాలు నాలుగు స్థాయిల్లో అనగా పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 25న 8, 9, 10 తరగతుల విద్యార్థులకు సైన్సు పరీక్ష నిర్వహించబడుతోందని తెలిపారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన పరీక్షలలో ప్రతి తరగతిలోనూ మొదటిస్థానం పొందిన విద్యార్థులను ఎంపిక చేసి ముగ్గురు విద్యార్థులను ఆ పాఠశాల జట్టుగా అక్టోబర్ 1న జరగనున్న మండల, పట్టణ స్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలకు పంపాలన్నారు. మరిన్ని వివరాలకు 9010649886, 8500232432 నెంబర్లను సంప్రదించాలని కోరారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు, సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఈ చెకుముకి సైన్స్ పరీక్షలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. శాస్త్రీయ, సమాజ నిర్మాణం కోసం జెవివి చేస్తున్న కృషిలో భాగంగా గత 35 సంవత్సరాలుగా చెకుముకి సైన్స్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 25న జరగనున్న పాఠశాల స్థాయి చెకుముకి పరీక్షలలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు పాల్గొనేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు, విద్యాధికారులు, విద్యార్థులను ప్రోత్సహించి జయప్రదం చేయాలన్నారు.

అక్రమ సస్పెన్షన్‌ను రద్దు చేయాలి

యుటిఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పివిఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డి.జోత్స్నాదేవి సస్పెన్షన్‌ను వెంటనే రద్దు చేయాలని యుటిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓ.వి.వీరారెడ్డి, డి.వీరాంజనేయులు ఒక ప్రకటనలో కోరారు. ఇద్దరు విద్యార్థినులు పాఠశాలకు వచ్చే క్రమంలో ఉపాధ్యాయిని మందలించారని నెపంతో ఉపాధ్యాయినిపై అనేక అభియోగాలు మోపి, వ్యక్తిగత కక్షతో ఉపాధ్యాయిని సస్పెన్షన్ చేయించడాన్ని ఉపాధ్యాయ లోకం ఖండిస్తోందన్నారు. విద్యార్థినులలో దాగివున్న ప్రతిభాపాటవాలను బయటకు తీసి, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థినులను పోటీపడే స్థాయికి తెచ్చి, పాఠశాలకు అనేక బహుమతులు ఇచ్చిన ఘనత ఫిజికల్ డైరెక్టర్ డి.జ్యోత్స్నాదేవిదన్నారు. అదే పాఠశాలలో 13 సంవత్సరాలుగా పనిచేస్తూ విద్యార్థినులను తమ సొంతపిల్లలుగా భావిస్తూ, విద్యార్థినుల ప్రేమాభిమానాలను పొందుతూ ఉందన్నారు. పాఠశాలలో జరిగే అన్ని కార్యక్రమాలలో ముందుండి పాల్గొంటూ పాఠశాల అభివద్ధికి పాటుపడుతోందని చెప్పారు. జ్యోత్స్నాదేవి హార్డ్ వర్క్, ప్రతిభను దష్టిలో వుంచుకొని ఉపాధ్యాయినిపై ఉన్న సస్పెన్షన్‌ను వెంటనే రద్దు చేసి.. పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

స్వర్ణాంధ్ర జిల్లా
విజన్ ప్లాన్

అక్టోబర్ 15 నాటికి రూపొందించాలి

వీక్షణ సమావేశంలో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో అధికారులు ప్రణాళికలు రూపొందించి చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నీరబ కుమార్ ప్రసాద్ తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర రాజధాని నుంచి గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్ హాజరయ్యారు. స్వర్ణాంధ్ర జిల్లా విజన్ ప్లాన్ అక్టోబర్ 15వ తేదీ నాటికి రూపొందించాలని ఏపీ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా మండల స్థాయిలో ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలని ఆదేశించారు. ఇదే క్రమంలో స్వర్ణాంధ్ర కొరకు రానున్న ఐదేళ్లకు వార్షిక ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రతి ఏటా లక్ష్యం ఏంటో వార్షిక ప్రణాళికలో పొందుపరుస్తూ డాక్యుమెంటరీ సిద్ధం చేయాలన్నారు. తీర ప్రాంతాలున్న జిల్లాలో మత్స్య సంపద వద్ధిని ఉటంకిస్తూ ప్రణాళికలు ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో సమావేశమై మాట్లాడారు. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా విజన్ కోసం అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. రూపొందించే విజన్ డాక్యు మెంట్‌ను ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వీక్షణ సమావేశంలో కలెక్టర్ వెంకటమురళి

సమర్థవంతంగా ఉచిత ఇసుక విధానం

ఉచిత ఇసుక విధానం సమర్థంగా నిర్వహించడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఉచిత ఇసుక విధానం కోసం రూపొందించిన ఆన్ లైన్ బుకింగ్ ను వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర రాజధాని నుంచి గురువారం ప్రారంభించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ హాజరయ్యారు. స్నేహపూర్వకమైన ప్రభుత్వం కనుక వినియోగదారులందరికీ ఉచిత విధానం అందుబాటులోకి తెచ్చామని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. ఎవరైనా ఎక్కడి నుంచైనా ఇసుకను ఆన్ లైన్ లో బుక్ చేసుకోవచ్చన్నారు. పర్యవేక్షణ లేకపోతే ఇసుక అక్రమ తవ్వకాలతో భూగర్భ జలాలు దెబ్బతింటాయని గుర్తించామన్నారు. ఇసుక అక్రమ రవాణా, తవ్వకాలు అరికట్టడానికే కొన్ని నిబంధనలు అమలులో ఉంచామన్నారు. ఇసుక తరలించే వాహనాలను ట్రాకింగ్ చేస్తామన్నారు. ఇసుక ఉచితంగా అందుబాటులో ఉందని ప్రజలలో నమ్మకం కల్పిస్తున్నామన్నారు. ఆన్ లైన్ బుకింగ్ చేసుకున్న వారికి స్లాట్ విధానం అమలవుతుందని, ఏ సమయంలో వాహనం వస్తుందో స్పష్టమైన వివరాలు ఉంటాయన్నారు. పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా నుంచి మైన్స్ ఏడి రాజేష్ పాల్గొన్నారు.

20 నుంచి గ్రామసభలు

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో గ్రామసభలు ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు అధికారులు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నూతన ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి సుపరిపాలన అందిస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కలెక్టర్ చెప్పారు. సంక్షోభంలోనూ సంక్షేమం అమలు చేస్తున్న తీరు ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. ఆయా గృహాలకు గ్రామ సచివాలయాల సిబ్బందితో మ్యాపింగ్ చేయాలన్నారు. మండల విజన్, బాపట్ల విజన్ లక్ష్యంతో గ్రామసభలు చేపట్టాలన్నారు. ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించాలన్నారు. విడుదలైన ప్రచార పత్రాలు, పోస్టర్లను ఆయా మండలాలకు తక్షణమే పంపాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గిరిజన భూములు పరిశీలన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని మిల్లంపల్లి పంచాయతీ పరిధిలోని 34 మంది సుగాలి చెంచు గిరిజనులకు 2008లో జరిగిన భూ పంపిణీ కార్యక్రమంలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. అయితే వారికి అప్పట్లో 518 సర్వే నెంబర్‌లోని భూములు చూపించారు. అప్పటి నుంచి వారు ఆ భూములలో వివిధ రకాలైన పంటలు సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. వాస్తవానికి గిరిజనులకు ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాల్లో సర్వే నెంబర్ 678/6 ఉంది. దీంతో ఈ క్రాస్ బుకింగ్ చేయించుకోవడానికి తీవ్ర సమస్యగా మారిందని గిరిజనులు వాపోతున్నారు. గురువారం యర్రగొండపాలెం తహశీల్దార్ ఎం హరిబాబు రెవెన్యూ సిబ్బందితో కలిసి వెళ్లి గిరిజన భూములు పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో విఆర్వో వసుంధర, సర్వేయర్ సి రవితేజ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

- పార్టీ అధికార ప్రతినిధి తులసిరెడ్డి - డిసిసి అధ్యక్షులు షేక్ సైదా ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకొని రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తులసిరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం డిసిసి అధ్యక్షులు షేక్ సైదా ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా ఒంగోలు రంగారాయుడు చెరువు వద్ద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సాయి బాబా గుడి వద్ద నుండి గద్దలగుంటలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు జిల్లావ్యాప్తంగా తరలి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు పాలపర్తి విజేష్ రాజ్, కైపు వెంకట కష్ణారెడ్డి ఏర్పాటుచేసిన గజమాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నర్రెడ్డి తులసిరెడ్డి, డిసిసి అధ్యక్షులు షేక్ సైదాతో ప్రమాణం చేయించారు. ముఖ్యఅతిథిగా తులసిరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ మస్తాన్‌వలీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం పాల్గొన్నారు. తులసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో షర్మిలారెడ్డిని ముఖ్యమంత్రిగా, కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఒంగోలు నగర అధ్యక్షురాలు తుర్కపల్లి నాగలక్ష్మి, సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాలపర్తి విజేష్ రాజ్, ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, రైతు సంఘం నాయకులు చుండూరు రంగారావు పాల్గొన్నారు.

సైదా, తులసిరెడ్డిని సత్కరిస్తున్న నేతలు

త్వరలో రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదు

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో త్వరలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతామని కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. గురువారం కలెక్టర్ కొత్త కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న రెడ్ క్రాస్ నూతన బ్లడ్ సెంటర్‌ను సందర్శించారు. రెడ్‌క్రాస్ చైర్మన్ పి.ప్రకాష్ బాబు, మేనేజింగ్ కమిటీ సభ్యులు కలెక్టర్‌కి స్వాగతం పలికారు బ్లడ్ సెంటర్ ఏర్పాటుకు గత కొన్నేళ్లుగా చేసిన కషిని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చైర్మన్ వివరించారు అనంతరం రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ లోని రూ.మూడు కోట్ల ఆధునిక పరికరాల పనితీరును బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ వివరించారు. అనంతరం రెడ్‌క్రాస్ ప్రాంగణం మొత్తం పరిశీలించారు. బ్లడ్ సెంటర్‌కు వచ్చేందుకు మున్సిపల్ ఫిల్టర్ బెడ్ నుండి మరో మార్గాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అందుకు కావలసిన ఆదేశాలను మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు ఇస్తామని తెలిపారు. రెడ్‌క్రాస్ ఎదుర్కొంటున్న నిధుల కొరతపై మేనేజింగ్ కమిటీ తెలియజేయగా.. వెంటనే రెడ్‌క్రాస్ మెంబర్షిప్ డ్రైవ్ నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. మైనింగ్ సెస్ నుండి సిఎస్ఆర్ నిధుల కోసం ఉత్తర్వులు ఇస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్టెప్ సిఈఓ లోకేశ్వరరావు, రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, కోశాధికారి రాఘవ, మేనేజింగ్ కమిటీ సభ్యులు బివి.రెడ్డి, కత్తి శ్రీనివాసరావు, శ్రీరాంరెడ్డి, ప్రసన్నరాజు పాల్గొన్నారు.

బ్లడ్ సెంటర్‌ను సందర్శిస్తున్న కలెక్టర్